ప్రజాశక్తి

ఆదివారం 6 ఆగస్టు 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

వేగం పుంజుకోని ఖరీఫ్

- రెండునెలలు దాటినా 25 శాతం విస్తీర్ణంలోనే పైర్లు - ● పల్నాడును వెంటాడుతున్న వర్షాభావం

ప్రజాశక్తి -గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఖరీఫ్ సాగు ఇప్పటికీ వేగం పుంజుకోలేదు. సీజన్ ప్రారంభమై రెండునెలలు దాటినా సాధారణ విస్తీర్ణంలో ఇప్పటి వరకు 20 నుంచి 30 శాతం మాత్రమే పైర్లు వేశారు. గుంటూరు జిల్లాలో వరి,పత్తి, పల్నాడు జిల్లాలో కేవలం పత్తి పంట సాగుపైనే రైతులు దృష్టి సారించారు. గుంటూరుజిల్లాలో 3.25 లక్షల ఎకరాల్లో పంటలుసాగుచేస్తారని అంచనా వేయగా ఇప్పటివరకు 87,600 ఎకరాల్లో పత్తి, వరి, మొక్క జొన్న, పసుపు తదితర పంటలుసాగు చేశారు. పల్నాడు జిల్లాలో మొత్తం 5.12 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలుసాగు అవుతాయని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం లక్ష ఎకరాలలో మాత్రమే పత్తి,ఇతర పంటలు సాగు అయ్యాయి. పల్నాడు లో వరి నారుమళ్ళు కూడా ఇంకా ప్రారంభం కాలేదు. పల్నాడు జిల్లాలో ఇప్పటి వరకు లక్ష ఎకరాల్లో పత్తి, మరో 800 ఎకరాల్లో ఇతర పంటలు వేశారు. పల్నాడు జిల్లాలో ఈ ఏడాది ఇప్పటికీ వర్షాభావం వెంటాడుతోంది. గతనెలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసినా పల్నాడు జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షం కురవలేదు. పల్నాడుజిల్లాలో జూన్





నెలలో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 81.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది.జులైలో 131 మిల్లీ మీటర్లకు గాను 106.9 మిల్లీ మీటర్ల వర్షపాతం మాత్రమే నమోదు అయింది. ఆగస్టు నెలలో139.8 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కావాల్సిఉండగా కేవలం 0.2 మిల్లీ మీటర్లవర్షంకురిసింది. గతనెల 28 నుంచి జిల్లాలో వర్షాలు నిలిచిపోయాయి. అప్పటికే అంతంత మాత్రంగా ఉన్న వర్షాల పరిస్థితి గత 10 రోజుల నుంచి వర్షాలు లేక నీటి ఎద్దడి మరింత పెరిగింది.

గుంటూరు జిల్లాలోనూ 25 శాతం సేద్యం

జిల్లాలో వర్షాలు ఆశాజనకంగా ఉన్నా సాగు మందగమనం కొనసాగుతోంది. జిల్లాలో 3.25 లక్షల ఎకరాల సాగు అంచనా ఉండగా 87,600 ఎకరాల్లో సాగు జరిగింది. 1.66 లక్షల ఎకరాల్లో వరిసాగు జరగాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 48 వేల ఎకరాల్లో వరిపంట వేశారు. 76 వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని చెబుతుండగా 36 వేల ఎకరాల్లో పత్తిసాగు చేశారు. మరో 3,600 ఎకరాల్లో ఇతర పంటలను సాగు చేశారు. అధిక వర్షాలవల్ల కొంత జాప్యం జరిగిందని, పొలాల్లో ఉన్ననీటిని బయటకు పంపి మళ్లీ భూమిని సిద్ధం చేయడానికి రైతులకు తలకు మించిన భారంగా మారింది. జిల్లాలో అతివృష్టి, అనావృష్టిపరిస్థితులు రైతులను గతరెండు నెలలుగా ఇబ్బంది పెడుతున్నాయి. కొన్ని మండలాల్లో అవసరానికి మించి

2 లో



కూచినపల్లిలో పొలంలో వ్యవసాయ కార్మికులు, రైతులతో మాట్లాడుతున్న లోకేష్

ప్రకృతి సంపదలను వదలని వైసిపి

- గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ ఏర్పాటు, తండాల్లో వసతులు కల్పించింది టిడిపినే
- వాటర్ గ్రిడ్ ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం : పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి-వినుకొండ/ఈపూరు

ప్రకృతి సంపదలను వైసిపి నేతలు దోచుకుంటు న్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం వనికుంట గ్రామం నుంచి నారా లోకేష్ యువగళం పాదయాత్ర శనివారం కొనసాగింది. 175వ రోజు పాదయాత్రలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలను ఆయన కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి దొంగలదెబ్బకు కొండలు, గుట్టలు, వాగులు, వంకలు మాయమవుతున్నాయన్నారు. ఈపూరు మండ లంలోని కొండను సైతం ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు తవ్వేశారని అన్నారు. ఎమ్మెల్యే అనుచరులు ఇష్టా రాజ్యంగా తవ్వేసి కోట్లాది రూపాయల గ్రావెల్ దోచేశారని అన్నారు. అధికారం కోల్పోయేనాటికి రాష్ట్రంలో కొండలనేవి కన్పించకూడదని సైకో తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. ప్రకతిసంపదను యథేచ్ఛగా దోచేస్తున్న సిఎం జగన్‌కు, ఆయన అనుచరులకు

2 లో



చేనేతను చావుదెబ్బ తీసిన బిజెపి

రేపు ఢిల్లీలో చేనేత మార్చ్ - మహా వస్త్ర లేఖను ప్రధానికి అందజేత

ప్రజాశక్తి-మంగళగిరి :గత 18 మాసాలుగా కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని తొలగించాలని అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం చేస్తున్న ఉద్యమం కీలక దశకు చేరుకుంది. దేశంలో 22 పార్టీలకు చెందిన 85 మంది ఎంపీల సంతకాలతో కూడిన చేనేత మహా వస్త్ర లేఖను ప్రధాని మోదీకి ఈనెల ఆగస్టు ఏడో తేదీన ఢిల్లీలో దేశం నలుమూలల నుంచి వచ్చిన చేనేత కళాకారుల చేనేత మార్చ్ అనంతరం ప్రధానమంత్రి మోడీకి అందించాలని అఖిలభారత పద్మశాలి సంఘం చేనేత విభాగం పిలుపునిచ్చిందని సంఘం జాతీయ కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, మరికొందరు మంగళగిరిలో శనివారం తెలిపారు. ప్రాచీన కుటీర పరిశ్రమ అయిన చేనేత రంగాన్ని నరేంద్ర మోడీ నేతత్వం లోని బిజెపి ప్రభుత్వం చావు దెబ్బతీసిందని దేశంలో ఇప్పటివరకు పరిపాలించిన ఏ రాజకీయ పార్టీ కూడా చేనేత పై పన్ను విధించలేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2015లో చెన్నైలో చేనేత దినోత్సవం రోజు చేనేత రంగాన్ని ఉద్ధరిస్తానని ఈ రంగాన్ని కాపాడు కోవడమే దేశానికి క్షేమమని ఆనాడు నమ్మబలికాడు. అనంతరం సంవత్సరం తిరక్కుండానే 2016 లో చేనేత వస్త్రాలపై 5శాతం, చేనేత ముడి సరుకులపై మరొక 40 శాతం జీఎస్టీ విధించి చేనేతను చావు

2 లో

ముక్క పురుగుల దండయాత్ర

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలో ముక్క పురుగుల దండయాత్ర కొనసాగుతుంది. స్థానిక ఎఫ్‌సిఐ గోడౌన్స్ నుంచి ముక్క పురుగులు వస్తున్నట్లు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సిఎం ఇంటి సమీపంలోని అమరారెడ్డినగర్ ప్రాంతం నుంచి గేటు ఇవతల మెయిన్‌గేట్ వరకు కూడా ప్రతి ఇంట్లో ముక్క పురుగులు కనిపిస్తున్నాయి. వీటి వల్ల తాము ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని స్థానికులు వాపోతు న్నారు. ఆహార పదార్ధాలతో పాటు ఇళ్లంతా ఎక్కడ పడితే అక్కడ ఆక్రమించి చిరాకు తెప్పిస్తున్నాయని చెబుతున్నారు. చిన్నపిల్లలు ఉన్న ఇళ్లల్లో అయితే మరీ ఇబ్బందిగా ఉందని బాధితులు చెబుతున్నారు. అమరారెడ్డి నగర్‌లో ప్రజలు రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేయడంతో డిప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి సచివాలయ శానిటరీ సెక్రటరీ, సిబ్బందితో కలిసి శనివారం ఆ ప్రాంతంలో పర్యటించారు. బాధితులు తెలిపిన సమాచారం మేరకు కృష్ణాకెనాల్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఎఫ్‌సిఐ గోడౌన్స్‌ను పరిశీలించారు. గోడౌన్స్‌లో పెద్దఎత్తున రేషన్ బియ్యం నిల్వ ఉండడటంతో ముక్క పరుగులు అక్కడ నుంచే ఊరి మీదకు వచ్చి ఉండవచ్చుని భావిస్తున్నారు. పురుగులు రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీనిచ్చారు. ముక్క పురుగుల నివారణకు వెంటనే మందును పిచికారీ చేయించనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా తాడేపల్లి పట్టణంలోని అన్ని ఇళ్లల్లోకి రావడంతో యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాని పట్టణ ప్రజలు కోరుతున్నారు



సత్తెనపల్లి ర్యాలీలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

2లో

మణిపూర్ హింసను ఆపండి

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు



మంగళగిరిలో ఎస్ఎఫ్ఐ నిరసన

ప్రకృతి సంపదలను వదలని వైసిపి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రప్రజలు బోడిగుండు కొట్టించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. పాదయాత్రలో వనికుంట గ్రామస్తులు తాగునీటి సమస్యతోపాటు ఫ్లోరైడ్ సమస్యలను ప్రస్తావించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరల్లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామనామన్నారు. బొమ్మరాజుపల్లిలో సుగాలీ మహిళల సమస్యలను ఆలకించారు. ఈ గ్రామస్తులు కూడా తాగునీటి సమస్యలను ప్రస్తావించారు. ఈపూరు మండలంలో 36 తాండాలు ఉన్నాయని తమ పిల్లలు చదువుకోవడానికి స్కూల్, హాస్టల్, టీచర్లు లేరని, ప్రైవేట్ స్కూల్స్ లో చదివించే స్థోమత మాకు లేదన్నారు. కూచినపల్లి సాగర్ కాల్వ ద్వారా నీరుసరిగా కావడం లేదని, గ్రామం నుంచి కాల్వ అవతల ఉన్న పొలాలకు వెళ్లేందుకు బ్రిడ్జి లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలు ఆయన వద్ద ఏకరవుపెట్టారు. పలుసమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. యువ గళం పాదయాత్రకు టిడిపి శ్రేణులు ఆయా గ్రామాల ప్రజలు వేలాదిగా పాల్గొని బ్రహ్మరథం పట్టారు. వనికుంట నుండి ఈపూరు వద్దకు చేరుకోగానే జనసంద్రంగా మారింది. అడుగడుగునా క్రేన్లతో అభిమానులు భారీ గజమాలతో లోకేష్ బాబుకు స్వాగతం పలికారు. ఈపూరు పుచ్చకాయల కొండబోడు 174/2 సర్వేనెంబర్ లో గల 3.16 ఎకరాల విస్తీర్ణం లోని కొండను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అండతో అతని అనుచరులు ఇష్టారాజ్యంగా తొవ్వేసి కోట్ల రూపాయలు గ్రావెల్ దోపిడీని సెల్ఫీ ద్వారా ప్రజలకు వివరించారు.

బొమ్మరాజు పల్లెలో భోజనం విరామం అనంతరం సుగాలీలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఎస్టీల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేసింది టిడిపి అని లోకేష్ గుర్తు చేశారు. ఎన్టీఆర్ హయాంలో ఐటీడీఏలు ఏర్పాటు చేశామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఇంటింటికి ఉచిత తాగునీరు అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. పల్నాడు ప్రాంతంలో సాగు, తాగునీటిని శాశ్వతంగా పరిష్కరించే వరికపూడిసెల ప్రాజెక్టు వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో వరికపూడి శాల ప్రాజెక్టును పూర్తి చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే పాఠశాలల అభివద్ధి, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయటం జరుగుతుంది అన్నారు. గిరిజనుల జీవనం కోసం ప్రభుత్వం భూములు ఇవ్వకపోగా గిరిజనుల చేతిలో ఉన్న భూములను జగన్ లాక్కుంటున్నారని సుగాలీలు వాపోయారు. ఈ ప్రాంతానికి పరిశ్రమలు తీసుకువచ్చి చదువుకున్న గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, బంజారా భవనాల ఏర్పాటుకు సాయం చేయాలని, గిరిజన తండాలకు దగ్గరలో ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలు కాగా గిరిజన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, స్కిల్ డెవలప్మెంట్ ను వైసిపి ప్రభుత్వం పూర్తిగా ఆపేసిందని, తండాల్లో తాగునీరు, నివాసానికి ఇల్లు లేకనే కుటుంబం ఇబ్బందులు పడుతున్నట్లు బాధితులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే మొట్టమొదట తాగునీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ చేసిన ఘనత టిడిపి దేనిని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకాన్ని జగన్ రెడ్డి రద్దు చేశాడని, జాతీయ విద్యా విధానం పేరుతో స్కూల్లు మూసివేస్తూ టీచర్ల సంఖ్య తగ్గిస్తున్నారని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజన పాఠశాలలు ఏర్పాటు చేస్తామని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పరిష్కరి స్తామన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం అధికారికంగా జరుపుతామని హామీ ఇచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే పాత రియంబర్స్మెంట్ పథకాన్ని అమలు చేసి వన్ టైం సెటిల్మెంట్ ద్వారా సర్టిఫికెట్లు ఇప్పిస్తామని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు పాఠ్యాంశాలు ప్రక్షాళన చేయడంతో పాటు కాలేజీ నుండి బయటకు వచ్చే సమయానికి జాబ్ రెడీ యూత్‌ని సిద్ధం చేస్తామని వివరించారు. మిగిలిపోయిన తండాలను పంచాయతీలుగా గుర్తించి డ్రైనేజీ సిసి రోడ్లు త్రాగునీరు మరుగుదొడ్లు ఇల్లు నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు.

టిడిపి ఇన్చార్జి జీవి ఆంజనేయులు హయాంలో గిరిజన తండాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించామని వివరించారు. బొమ్మరాజు పల్లి నుండి ప్రారంభమైన యువ గళం పాదయాత్ర శనివారం సాయంత్రానికి బొల్లాపల్లి మండలం మేళ్ల వాగు గ్రామ వద్దకు చేరుకుంది.

వేగం పుంజుకోని ఖరీఫ్

(మొదటి పేజీ తరువాయి)

అధిక వర్షాలుకురిశాయి. దీంతో తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. జిల్లాలో జూన్ నెలలో 97.1 మిల్లీమీటర్లకు గాను 105.8మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది.జులైలో 164.9 మిల్లీ మీటర్లకు గాను 255.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా ఆగస్టులో 164.7 మిల్లీ మీటర్లకు గాను ఇప్పటివరకు 1.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయింది. దాదాపు అన్ని మండలాల్లో 10 రోజుల నుంచి వర్షం జాడలేదు.

చేనేతను చావుదెబ్బ తీసిన బిజెపి

(మొదటి పేజీ తరువాయి)

దెబ్బ తీశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కోస్తాంధ్ర పద్మశాలి సంఘం చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి కారంపూడి అంకమ్మరావు, కోస్తాంధ్ర పద్మశాలి సంఘం ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు అవ్వరు వంశీకష్ణ కోస్తాంధ్ర పద్మశాలి సంఘం యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పడవల మహేష్, కోస్తాంధ్ర పద్మశాలి సంఘం గుంటూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు తురువీదుల కిరణ్, గంటా దుర్గాప్రసాద్, వంగర రమేష్. బొడ్డు వెంకటేశ్వరరావు ఉన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు సిఆర్‌డిఎ నోటీసులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో టిడ్కో గృహ లబ్ధిదారులకు సిఆర్‌డిఎ అధికారులు నోటీసులు ఇస్తున్నారు. బ్యాంక్ నుంచి రుణం పొందడానికి వయస్సు పైబడి ఉండడం, వలసలు పోవడం, సొంత ఇళ్లు ఉందని తదితర కారణంగా టిడ్కో గృహాన్ని రద్దు చేసి కొత్త లబ్ధిదారు పేర సేల్ అగ్రిమెంట్ మార్పు చేయుటకు తగు చర్యలు తీసుకునేందుకు 14 రోజుల్లో వివరణ ఇవ్వవల సిందిగా నోటీసులో పేర్కొన్నారు. ఒక్క రాయపూడి గ్రామంలోనే సుమారు 20 మందికి నోటీసులు అందాయి. గత ప్రభుత్వ హయంలో రాజధానిలోని కృష్ణాయపాలెం, మందడం, తుళ్లూరు, ఐనవోలు, దొండపాడు, అనంతవరం తదితర గ్రామాల్లో సుమారు 5,034 గృహాల నిర్మాణం జరిగింది. సొంత ఇళ్లు లేని పేదలను ఎంపిక చేసి ఇళ్లు నిర్మించారు. అయితే గృహ నిర్మాణాలకు మూడు కేటగిరీల వారీగా తాము వాటాగా చెల్లించిన సొమ్ము సంగతేంటని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. ఏళ్ల తరబడి కాలయాపన చేసి ఇప్పుడు తీరిగ్గా నోటీసులు ఇస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. సొంత స్థలం కొనుగోలు చేశారని, నిబంధనలకు విరుద్ధంగా ఇంటిని పొందారని నాలుగేళ్ల తరువాత అధికారులు నోటీసులు ఇస్తున్నారని, సొమ్ము ఇవ్వకుండా కాలయాపన చేయడానికే నోటీసులు ఇస్తున్నారని లబ్ధిదారులు అంటున్నారు.



ఆర్‌ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కాలేజి అధ్యక్షులు, తదితరులు

టిజెపియస్ కాలేజిలో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

స్టానిక టిజెపియస్ కళాశాల విద్యార్థుల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకుని కళాశాల అధ్యక్షులు పోలిశెట్టి శ్యాంసుందర్ చేతుల మీదుగా ఆర్.ఓ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు త్రాగే నీరు శుభ్రతతో ఉండాలనే భావంతో కళాశాలలో ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవి బ్రహ్మం మాట్లాడుతూ సీజనల్‌గా వచ్చే వ్యాధులనుండి కాపాడటానికి విద్యార్థుల ఆరోగ్యదష్ట్యా మంచి నీటి ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏబిపి మనోహర్, ట్రెజరర్ కష్ణానంద్, వాసవి విద్యానిధి కమిటీ అధ్యక్షులు పి.సుబ్రహ్మణ్యం, తెల్లాకుల శ్రీనివాసబాబు, వైస్ ప్రిన్సిపాల్ మురళి, డాక్టర్ జె.వి.సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

9 నుండి 'నా భూమి- నాదేశం'

- ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆజాదీ కా అమత్ మహోత్సవ్ ముగింపు వేడుకల్లో భాగంగా ఆగష్టు 9 నుండి 15వ తేది వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, మండల ప్రధాన కార్యాలయాల వద్ద ' నా భూమి-నాదేశం ' నేలతల్లికి నమస్కారం -వీరులకు వందనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జేసీ జి.రాజకుమారితో కలిసి నాభూమి-నాదేశం కార్యక్రమాలుపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆగష్టు 9న ఆ ప్రాంతానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు, రక్షణ దళాల విశ్రాంత సిబ్బంది, కేంద్ర సాయిధ పోలీసు, రాష్ట్ర పోలీసు దళాలలో పని చేస్తూ మరణించన వారికి సంఘీభావంగా శిలాఫలకాలు ఏర్పాటు, 10వ తేదీన మరణించిన అమరవీరులను గుర్తు చేసుకుంటూ ప్రతిజ్ఞ, 11న మొక్కలు నాటటం, , 14న జీవించి వున్న స్వాతంత్ర్య సమరయోధులు, మరణించిన స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు, రక్షణ , కేంద్ర సాయుధ పోలీసు దళాలు , రాష్ట్ర పోలీసు దళాలకు చెందిన, పదవీ విరమణ చేసిన వారికి, మరణించిన వారి కుటుంబ సభ్యులకు సన్మానం, 15వ తేదీన జాతీయ పతాక ఆవిష్కరణ, జాతీయ గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామం నుండి మట్టి కలశాల ద్వారా కొంత మట్టిని సేకరించి నియోజకవర్గానికి, అక్కడి నుండి జిల్లా కేంద్రానికి తరలించాలన్నారు. ఆగష్టు 29, 30 తేదీలలో ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో నిర్వహించే కార్యక్రమంలో కలశాలతో పాల్గొనాల్సి వుంటుందన్నారు. పంచాయితీలకు మొక్కలు చేరే విధంగా హార్టీకల్చర్, ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకోవాలని, అమత్ సరోవర్ క్రింద గుర్తించిన చెరువుల వద్ద , జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పనులు చేపడుతున్న ప్రాంతాలలో, పంచాయితీ బిల్డింగుల వద్ద, పాఠశాలల్లో వద్ద, రోడ్ల ప్రక్కన ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ కే. చంద్రశేఖరరావు, జెడ్పీ సిఇఒ జె.మోహన్‌రావు, డ్వామా పీడీ యుగంధర్‌కుమార్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, మెప్మా పీడీ వెంకట నారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



నేడు కేన్సర్‌పై అవగాహన ఆరోగ్యసభ

ప్రజాశక్తి-గుంటూరు

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఆరోగ్యసభలో భాగంగా నేడు ఉదయం 11 గంటలకు అరండల్‌పేట 15/1, కుబేరా టవర్స్‌లోని సంస్థ కార్యాలయంలో కేన్సర్ కారణాలు, నిర్ధారణ, చికిత్స అనే అంశంపై సభ నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలో ప్రధాన వక్తగా ప్రముఖ కేన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ డి.శంకర మహదేవ్ పాల్గొంటారన్నారు. కేన్సర్ వ్యాధిపై విశేష అనుభవం ఉన్న సీనియర్ వైద్యులు గుంటూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో చాలాకాలంపాటు సేవలు అందించిన శంకర మహాదేవ్ ఆ వ్యాధి గురించి సమగ్రంగా తెలియజేస్తారన్నారు. ఈ మధ్య విస్తృతంగా వ్యాపిస్తూ, ఈ వ్యాధి సోకిన విషయం తెలియకుండా అల్లుకుపోతున్న కేన్సర్ గురించి అవగాహన కలుగ చేయటానికి అవగాహన సంస్థ ఏర్పాటు చేస్తున్న ఈ సభకు హాజరు కావాలని కోరారు.

వైకుంఠపురం ఆలయంలో

దోపిడీకి విఫలయత్నం

అడ్డుకున్న కానిస్టేబుల్‌కు తీవ్రగాయాలు

చికిత్స పొందుతున్న కానిస్టేబుల్‌కు ఏఎస్పీ, డీఎస్పీ పరామర్శ

సంక్షేమనిధి నుంచి రూ.50వేలు తక్షణసాయం అందజేత

ప్రజాశక్తి-తెనాలి

చిన తిరుపతిగా పేరుగాంచిన స్థానిక వైకుంఠపురం శ్రీ లక్ష్మీపద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో దోపిడీకి దొంగలు విఫలయత్నం చేశారు. శుక్రవారం అర్ధరాత్రి నలుగురు వ్యక్తులు ఆలయంలోని కేశఖండన శాలలో ప్రవేశించారు. అలికిడి గమనించిన వాచ్‌మెన్ వెంటనే డయల్ 100కు సమాచారం ఇచ్చారు. దీంతో స్పందించిన పట్టణ ఒన్‌టౌన్ పోలీసులు హుటాహుటిన ఆలయానికి చేరుకున్నారు. దొంగలను పట్టుకునేందుకు పోలీసులు సర్వశక్తులూ ఒడ్డారు. ఆలయంలో ఓ షెడ్డు పైభాగంలో నక్కిన దొంగను పట్టుకునేందకు కానిస్టేబుల్ వై.రమేష్ బాబు దానిపైకి ఎక్కాడు. వెంటనే దొంగలు కానిస్టేబుల్‌ను అమాంతం కిందికి నెట్టేశాడు. కిందపడిన రమేష్ బాబు తలకు తీవ్రగాయమైంది. తొలుత పట్టణంలోనే ఓ ప్రైవేటు వైద్యశాలకు అతనిని తరలించగా, పరిస్థితి విషమించటంతో గుంటూరు ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనలో మొత్తం నలుగురు దొంగల్లో ఇరువురు పోలీసులు అదుపులో ఉన్నట్లు సమాచారం. మరో ఇరువురు పరారయ్యారు. కేశ ఖండన శాలలో ఉన్న వెంట్రుకలు, హుండీని దొంగిలించేందుకు ఆలయంలోకి ప్రవేశించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసలు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏఎస్పీ, డీఎస్పీ పరామర్శ... ఆర్థిక సాయం అందజేత

దొంగను పట్టుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డి, వారి ప్రతిదాడిలో గాయపడిన కానిస్టేబుల్ రమేష్ బాబు ఉదంతం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశమైంది. డిజిపి స్థాయిలో చర్చకు రావటంతో ఆయన ఆదేశాల మేరకు రేంజ్ ఐజి పాల్‌రాజ్ స్పందించారు. గుంటూరు జిల్లా పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుంచి తక్షణ సాయంగా రూ.50వేలు క్షతగాత్రునికి చికిత్స నిమిత్తం అందించాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఏఎస్పీ కె.శ్రీనివాసరావు, తెనాలి డిఎస్పీ బి.జనార్ధనరావు గుంటూరు వైద్యశాలకు వెళ్ళారు. రమేష్‌బాబు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. నగదును రమేష్ బాబు తండ్రి బసవయ్యకు ఆసుపత్రిలో అందించారు. కార్యక్రమంలో పట్టణ ఒట్‌టౌన్ సిఐ కె.చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



రమేష్ తండ్రి బసవయ్యకు నగదును అందిస్తున్న ఏఎస్పీ



కేశఖండన శాలలో చిందరవందర దృశ్యం



నలందా ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ పై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి

యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్ : ర్యాగింగ్ పెను భూతాన్ని అంతమొందించేందుకు కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని కళాశాల యాజమాన్యాన్ని సత్తెనపల్లి 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి తౌషిద్ హుస్సేన్ ఆదేశించారు . సత్తెనపల్లి మండలం కంటెపూడి నలందా ఇంజనీరింగ్ కళాశాలలో సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ ఆధ్వర్యంలో, రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ర్యాగింగ్ నిరోధక చట్టం గురించి శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి తౌషిద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ర్యాగింగ్ అంటే ఏమిటి, దానికి పాల్పడితే పర్యవసానం ఎలా ఉంటాయి, శిక్షలు ఎలా ఉంటాయో విద్యార్థులకు వివరించారు. యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. సత్తెనపల్లి ఏ.జి.పి బాలి సైద్ మాట్లాడుతూ ప్రతి కళాశాలలో విధిగా ర్యాగింగ్ చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలనిఅన్నారు. సీనియర్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు సభా అధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ప్యానల్ న్యాయవాది బి.ఎల్ లక్ష్మీ కోటేశ్వరరావు న్యాయవాదులు గంటా వెంకటశివ ప్రొపెసర్ వెలుగురి సుబ్బరాయుడు రూరల్ ఎస్ఐ ఆవుల బాలకష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు జువైనల్ యాక్ట్‌పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి పార్థసారధి ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, బాలల సంక్షేమ అధికారులు, ప్రత్యేక న్యాయమూర్తుల సభ్యులు, ప్రత్యేక జువెనైల్ పోలీసు విభాగాలకు అవగాహకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సభకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.చంద్రమౌళీశ్వరి అధ్యక్షత వహించారు. జువైనల్ జస్టిస్ యాక్ట్, భారతీయ శిక్షాస్మృతి, పిల్లలు, బాలసాక్షులకి సంబంధించిన సాక్ష్యాధారాల సుప్రీం కోర్టు తీర్పులు, చట్టం యొక్క ప్రొవిజన్‌తో కేసులను త్వరితగతిన పరిష్కరించే ప్రక్రియలో ఉన్న నియమాలను 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి నవ్యశ్రీ వివరించారు. సంరక్షణ, రక్షణ అవసరమైన పిల్లలకు, ప్రజంటెషన్‌తో చట్టానికి విరుద్ధంగా ఉన్న పిల్లలలకు భిన్నమైన విధానాల గురించి చైల్డ్ అడ్వకసీ ఫౌండేషన్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి వివరించారు. ప్రత్యేక జువెనైల్ పోలీస్ సమస్యలపై మొత్తం పర్యవేక్షణ దర్యాప్తు సమయంలో దర్యాప్తు అధికారులకు సంబంధించి విచారణలో లోపభూయిష్ట దర్యాప్తును ప్రతిబింబిస్తుంది అని 4వ అదనపు జిల్లా కోర్టు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుకుమార్ వివరించారు. పిల్లలకు సంబంధించి చేయాల్సినవి, చేయకూడనివి, చట్ట విరుద్ధమైన జువెనైల్‌కు సంబంధించి పోలీసు అధికారులచే చట్టంతో వైరుధ్యం గురించి జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రొటెక్షన్ ఆఫీసర్ వాసంతి తెలియజేశారు. పి.ఒ చట్టం గురించి జువైనల్ సంక్షేమ శాఖ జిల్లా ప్రొబేషన్ అధికారి బి.సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, బాలల సంక్షేమ అధికారులు, ప్రత్యేక న్యాయ మూర్తుల సభ్యులు, ప్రత్యేక జువెనైల్ పోలీసు విభాగాలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు .



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి

అత్తింటి వేధింపులపై దిశా పోలీసులకు ఫిర్యాదు

బాధిత మహిళను పరామర్శించిన దిశ టీం సభ్యులు

ప్రజాశక్తి-మంగళగిరి

ప్రేమించి పెళ్లి చేసుకున్నారనే కోపంతో భర్త తరపు బంధువులు ఓ మహిళను ఇబ్బందులకు గురిచేశారు. బాలింత అని కూడా చూడకుండా బాధలు పెట్టారు. తీవ్ర మనోవేదనకు గురైన వివాహిత దిశ పోలీస్‌లకు కాల్ చేసి తన సమస్యను వివరించింది. బాధితురాలి ఇంటికి చేరుకున్న దిశ టీం సభ్యులు ఆమెకు భరోసాను కల్పించింది. ఈ సంఘటన మంగళగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరికి చెందిన వినోద్ కుమార్, అనిత పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నారు. ఏడాది గడిచినా భర్త కుటుంబ సభ్యుల నుండి వేధింపులు మాత్రం తగ్గలేదు. బాలింత అని తెలిసి కూడా మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. అంతేకాకుండా భర్తను కూడా తన నుండి విడగొట్టాలని చూస్తున్నట్లు బాధితురాలు వాపోయింది. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు భర్త కుటుంబ సభ్యులు బాధితురాలి ఇంటికెళ్లి గొడవపడ్డారు. తీవ్ర భయాందోళనకు గురైన ఆమె దిశా టీంనకు ఫోన్ చేసి సాయం కోరింది. దిశ పోలీసులు వివరాలు సేకరిం చారు. బాలింత మహిళను వేధింపులకు గురిచేసిన భర్తకు, ఆయన కుటుంబసభ్యులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. తన భార్యను బాధపెట్టకుండా బాగా చూసుకుంటానని బాధితురాలి భర్త వినోద్ కుమార్ స్పష్టం చేశారు. సమస్యను పరిష్కరించిన పోలీసులకు బాధిత మహిళ కృతజ్ఞతలు తెలిపింది.

గ్యాస్ పైపు లీకై హోటల్లో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి -మాచర్ల

స్థానిక రాయవరం జంక్షన్‌లో కిచిడి హోటల్‌లో శనివారం గ్యాస్ పైపు లీకై అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాదంలో హోటల్ సామాను దగ్ధం అయింది. కారంపూడి మండలం గాదెవారిపల్లెకు చెందిన అనిల్, నాగమణిలు 5 సంవత్సరాల క్రితం మాచర్లకు వచ్చి బ్రతుకుదేరువు కోసం కిచిడి హోటల్ పెట్టుకోని జీవిస్తున్నారు. శనివారం జరిగిన ప్రమాదంలో హోటల్ సామానుతో పాటు కరెంట్ మీటరు, ఫ్రిజ్ ఎల్ఇడి టివి తదితర అంతా దగ్ధం అయింది. రూ 1లక్షపైన విలువైన సామాను తగలబడటంతో తీవ్ర నష్టం జరిగినట్లు అనిల్, నాగమణిలు బోరున విలపించారు. తమకు ప్రస్తుతం సామాను కోనుగోలు చేసే స్థోమత కూడ లేదన్నారు. దాతలుగాని, ప్రభుత్వం గాని తమను ఆదుకోవాలన్నారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ ఇంజన్ ప్రమాద ఘటన వద్దకు చేరుకుని మంటలను అదుపు చేసింది.

డైవర్స్ నోటీసు
మహారాజశ్రీ గుంటూరు జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జివారి కోర్టులో
డైవర్స్ ఓ.పి.862/2022

బిట్వీన్:
చింతల అంకమ్మరావు ...పిటీషనర్
మరియు
చింతల ఉషారాణి ఎలియాస్ బైలు ...రెస్పాండెంట్టు

రెస్పాండెంటు
చింతల ఉషారాణి ఉరఫ్ బైలు, భర్త. అంకమ్మరావు, తండ్రి:కంచెర్ల కుమార్, క్రిష్టియన్, వయస్సు 24 సం॥లు, గృహిణి. తూర్పు తిమ్మాపురం గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా. ప్రస్తుతం ఇంటి నెం.22-9-536, 4వ వార్డు, బాబు జగజీవనరామ్ నగర్, మల్లిఖార్జునపేట, గుంటూరు.

పై వారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీకున్నూ, పిటీషనర్‌కు ది.24-08-2017న క్రైస్తవ మతానుసారం వివాహము జరిగినదనిన్నీ, తదుపరి పిటీషనరుతో కాపురమునకు వచ్చుటకు నిరాకరించినందున వివాహము రద్దు చేసి విడాకులు ఇప్పించమని కోరుతూ పిటీషనరు పై కోర్టులో పై నెంబరు న పిటీషను దాఖలు చేయగా, పిటీషనులో మీ నోటీసు నిమిత్తం ది.14-08-2023వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కనుక వాయిదా రోజున ఉదయం గం.10-30 ని॥లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గాని లేక ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల మీ పరోక్షమందు పిటీషను పై తీర్మానము జరుగునని తెలుసుకొనగలరు.

(కోర్టు వారి అనుమతితో)
వాయిదా ది.14-08-2023వ తేదీన

సం/- పొందుగల చైతన్య,
జి.జయకుమార్,
పిటీషనరు తరపు అడ్వకేట్స్,
గుంటూరు.

నోటీసు
మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 140/2022 ఇన్ ఓ.యస్. నెం. 04/2020

బిట్వీన్
జవ్వాజి రామారావు ... పిటీషనర్ / వాది
వర్సెస్
యర్రమనేని అచ్చయ్య (లేటు) అండ్ 3 అదర్స్ ... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
1) రెస్పాండెంట్ నెం.3 :- యర్రమనేని సురేష్ తండ్రి (లేటు) అచ్చయ్య, హిందువు, వయస్సు 38 సం॥లు, నివాసం. డోర్ నెం. 4-115, పండరీపురం చిలకలూరిపేట టౌన్, మండలం.
2) రెస్పాండెంట్ నెం.4 :- బెల్లంకొండ అలియాస్ యర్రమనేని సుజిని, తండ్రి (లేటు) అచ్చయ్య, హిందువు, వయస్సు 35 సం॥లు, నివాసం డోర్ నెం. 5-307/2, పార్కు ప్రక్కన, ఆర్‌టిసి కాలనీ, చిలకలూరిపేట టౌన్ అండ్ మండలం.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్ 2 టు 4 వారలకు 1వ రెస్పాండెంట్‌కు వారసులుగా చేర్చమని పై నెంబరు పిటీషన్ వేయగా సదరు పిటీషన్‌లో మీకు నోటీసులు పంపగా, మీకు ముట్టనందున, మీకు ఈ పేపరు నోటీసు నిమిత్తమై శ్రీ కోర్టువారు ది. 24-8-2023వ తేదీకి వాయిదా వేసినారు. వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీకు ఆక్షేపణలు వున్న తెలుపు కోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదాతేది: 24-8-2023

ఇట్లు
శ్రీ రామినేని ప్రసాద్,
పిటీషనరు తరపు అడ్వకేట్స్,
నరసరావుపేట.

నోటీసు
మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 140/2022 ఇన్ ఓ.యస్. నెం. 04/2020

బిట్వీన్
జవ్వాజి రామారావు ... పిటీషనర్ / వాది
వర్సెస్
యర్రమనేని అచ్చయ్య (లేటు) అండ్ 3 అదర్స్ ... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
1) రెస్పాండెంట్ నెం.3 :- యర్రమనేని సురేష్ తండ్రి (లేటు) అచ్చయ్య, హిందువు, వయస్సు 38 సం॥లు, నివాసం. డోర్ నెం. 4-115, పండరీపురం చిలకలూరిపేట టౌన్, మండలం.
2) రెస్పాండెంట్ నెం.4 :- బెల్లంకొండ అలియాస్ యర్రమనేని సుజిని, తండ్రి (లేటు) అచ్చయ్య, హిందువు, వయస్సు 35 సం॥లు, నివాసం డోర్ నెం. 5-307/2, పార్కు ప్రక్కన, ఆర్‌టిసి కాలనీ, చిలకలూరిపేట టౌన్ అండ్ మండలం.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్ 2 టు 4 వారలకు 1వ రెస్పాండెంట్‌కు వారసులుగా చేర్చమని పై నెంబరు పిటీషన్ వేయగా సదరు పిటీషన్‌లో మీకు నోటీసులు పంపగా, మీకు ముట్టనందున, మీకు ఈ పేపరు నోటీసు నిమిత్తమై శ్రీ కోర్టువారు ది. 24-8-2023వ తేదీకి వాయిదా వేసినారు. వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీకు ఆక్షేపణలు వున్న తెలుపు కోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదాతేది: 24-8-2023

ఇట్లు
శ్రీ రామినేని ప్రసాద్,
పిటీషనరు తరపు అడ్వకేట్స్,
నరసరావుపేట.

నోటీసు
మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 140/2022 ఇన్ ఓ.యస్. నెం. 04/2020

బిట్వీన్
జవ్వాజి రామారావు ... పిటీషనర్ / వాది
వర్సెస్
యర్రమనేని అచ్చయ్య (లేటు) అండ్ 3 అదర్స్ ... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
1) రెస్పాండెంట్ నెం.3 :- యర్రమనేని సురేష్ తండ్రి (లేటు) అచ్చయ్య, హిందువు, వయస్సు 38 సం॥లు, నివాసం. డోర్ నెం. 4-115, పండరీపురం చిలకలూరిపేట టౌన్, మండలం.
2) రెస్పాండెంట్ నెం.4 :- బెల్లంకొండ అలియాస్ యర్రమనేని సుజిని, తండ్రి (లేటు) అచ్చయ్య, హిందువు, వయస్సు 35 సం॥లు, నివాసం డోర్ నెం. 5-307/2, పార్కు ప్రక్కన, ఆర్‌టిసి కాలనీ, చిలకలూరిపేట టౌన్ అండ్ మండలం.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్ 2 టు 4 వారలకు 1వ రెస్పాండెంట్‌కు వారసులుగా చేర్చమని పై నెంబరు పిటీషన్ వేయగా సదరు పిటీషన్‌లో మీకు నోటీసులు పంపగా, మీకు ముట్టనందున, మీకు ఈ పేపరు నోటీసు నిమిత్తమై శ్రీ కోర్టువారు ది. 24-8-2023వ తేదీకి వాయిదా వేసినారు. వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీకు ఆక్షేపణలు వున్న తెలుపు కోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదాతేది: 24-8-2023

ఇట్లు
శ్రీ రామినేని ప్రసాద్,
పిటీషనరు తరపు అడ్వకేట్స్,
నరసరావుపేట.

నోటీసు
మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 139/2022 ఇన్ ఐ.ఎ. 23/2020 ఇన్ ఓ.యస్. నెం. 04/2020

బిట్వీన్
జవ్వాజి రామారావు ... పిటీషనర్ / వాది
వర్సెస్
యర్రమనేని అచ్చయ్య (లేటు) అండ్ 3 అదర్స్ ... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు,
1) రెస్పాండెంట్ నెం.3 :- యర్రమనేని సురేష్ తండ్రి (లేటు) అచ్చయ్య, హిందువు, వయస్సు 38 సం॥లు, నివాసం. డోర్ నెం. 4-115, పండరీపురం చిలకలూరిపేట టౌన్, మండలం.
2) రెస్పాండెంట్ నెం.4 :- బెల్లంకొండ అలియాస్ యర్రమనేని సుజిని, తండ్రి (లేటు) అచ్చయ్య, హిందువు, వయస్సు 35 సం॥లు, నివాసం డోర్ నెం. 5-307/2, పార్కు ప్రక్కన, ఆర్‌టిసి కాలనీ, చిలకలూరిపేట టౌన్ అండ్ మండలం.

పై నెంబరు దావాలో రెస్పాండెంట్ 2 టు 4 వారలకు 1వ రెస్పాండెంట్‌కు వారసులుగా చేర్చమని పై నెంబరు పిటీషన్ వేయగా సదరు పిటీషన్‌లో మీకు నోటీసులు పంపగా, మీకు ముట్టనందున, మీకు ఈ పేపరు నోటీసు నిమిత్తమై శ్రీ కోర్టువారు ది. 24-8-2023వ తేదీకి వాయిదా వేసినారు. వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై మీకు ఆక్షేపణలు వున్న తెలుపు కోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదాతేది: 24-8-2023

ఇట్లు
శ్రీ రామినేని ప్రసాద్,
పిటీషనరు తరపు అడ్వకేట్స్,
నరసరావుపేట.



రికార్డులు పరిశీలిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ దేవానంద్

గ్రంథాలయాల తనిఖీ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలంలో సంతగుడిపాడు గ్రామంలో గల శాఖా గ్రంథాలయాన్ని శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయం లో రికార్డులను,పుస్తకాలను పరిశీలించారు. సిబ్బంది పనితీరును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. గ్రంథాలయంలో సిబ్బంది సమయపాలన పాటించి, పాఠకులకు, గ్రామస్తులకు, విద్యార్థులకు అందుబాటులో ఉండాలని అన్నారు. తీరిక సమయాల్లో గ్రామస్తులు గ్రంథాలయాల్లో పుస్తకాలు చదివి విజ్ఞానమును పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కందుల ఝాన్సీ లక్ష్మీ,గ్రంథాలయాధికారి కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు శాఖ గ్రంథాలయాన్ని గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం పాఠకులకు అదనపు దినపత్రికలు, మాసపత్రికలను అందుబాటులో ఉంచాలని గ్రంథాలయం నిర్వాహకులు గంటా శ్రీనివాసరావుకు సూచించారు. తనిఖీలలో ఆయనతోపాటు గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కందుల ఝాన్సీ లక్ష్మి ఉన్నారు.

ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన శ్యామ్యూల్ రాజ్ కుమార్

ప్రజాశక్తి-రెంటచింతల

రెంటచింతల ఎస్సైగా శ్యామల రాజకుమార్ శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచుతామని, శాంతి భద్రతల పరిరక్షణతో ముందుకు సాగుతానని చెప్పారు. కాగా, ఇక్కడ పని చేసిన ఎస్ఐ సమీర్ బాషా ఎస్బిఐ కి బదిలీ అయ్యారు



పెదకూరపాడులో 'ఫ్యామిలీ డాక్టర్'

ప్రజాశక్తి-పెదకూరపాడు

ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించడానికి ఫ్యామిలీ డాక్టర్ స్కీమ్ ఏర్పాటు చేసినట్లు పల్నాడు జిల్లా వైద్యాధికారి శోభారాణి అన్నారు. శనివారం పెదకూరపాడు మూడు సచివాలయం వద్ద ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. అందించే సేవలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి సర్వీసు ప్రజలకు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రియాంక, వెలిగొండ రెడ్డి, సూపర్వైజర్లు దిలీప్ పాల్గొన్నారు.

9న మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

'మోడీని గద్దించండి.. దేశాన్ని కాపాడండి' అనే నినాదంతో ఈ నెల 9వ తేదీన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో విజయవాడలో జరిగే మహాధర్నాలో కార్మికు లు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు నిచ్చారు. సిఐటియు, ఎఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వ ర్యంలో ప్రచారజాత పల్నాడు జిల్లాలో పర్యటిస్తూ శని వారం పిడుగురాళ్లకు చేరిన సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డులో ఓ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26,000, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పోరాడుతుంటే, మోడీ ప్రభుత్వం మాత్రం ఉన్న ఉద్యోగాలకు ఎసరు పెడుతోందని విమ



పిడుగురాళ్లలో..



బెల్లంకొండలో..

ర్శించారు. ప్రభుత్వ సంస్థలను అప్పనంగా అమ్మకానికి పెడుతున్నారని మండిపడ్డారు. ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలను ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అన్నారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఇందులో భాగంగానే కార్మికులకు, రైతులకు వ్యతిరేకంగా చట్టాలు తెస్తోందని విమర్శించారు. నిత్యావసరాల ధరలు,పెట్రోల్, డీజిల్ , గ్యాస్, విద్యుత్ ఛార్జీలను పెంచుతూ ప్రజలపై మరింత భారం వేస్తోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ఓట్ల కోసం మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని, ఇందులో భాగంగానే ఎన్ఆర్సి, సిఎఎ చట్టాలను తీసుకువచ్చి ముస్లింలు, క్రైస్తవులను ఈ దేశ పౌరులుగా నిరూపించుకోవాలని నిబంధన పెడునతోందంటూ మోదీ ప్రభుత్వం తీరుపై విరుచుకుపడ్డారు. మహిళా సాధికారిత గురించి గొప్పగా చెప్పే మోదీ ప్రభుత్వం, మణిపూర్ లో ముగ్గురు మహిళలను నగ్నంగా అత్యాచారం చేసి సజీవ దహనం చేయడమేనా మహిళా సాధికారత అంటే అని ఎద్దేవా చేశారు. కార్మిక హక్కులను కాపాడు కోవాలంటే మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, దీనికోసం మరో క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరం ఉందని కార్మికులకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి టి. శ్రీనివాసరావు, యార్డు ముఠా వర్కర్స్ సంపత్ వెంకటకృష్ణ, టి.వెంకయ్య, నాగేశ్వరరావు, మోహన్‌రావు, కరిముల్లా,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండల కేంద్రంలో సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో ప్రచార జాత నిర్వహించారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షుడు కె. హనుమంతరెడ్డి మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ హయాంలో కార్మికులకు సమ్మె చేసే హక్కు, ధర్నా



పెదకూరపాడులో..

చేసే హక్కు కనీస వేతనం పొందే హక్కు వంటివన్నీ రద్దయిపోతున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు సైదా, బెల్లంకొండ సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ పుల్లారావు, మండల అధ్యక్షుడు టి. సైదయ్య ,మేరీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

కార్మిక సంఘాల ప్రచార జీపు జాత పెదకూరపాడు మండలానికి చేరింది. కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు బిఎల్ఒ డ్యూటీలు వద్దు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

అంగన్వాడీలు ఇప్పటికే యాప్ ల భారంతో , రికార్డులు రాయడం వంటి పనులతో మానసిక ఒత్తిడికి గురవుతున్న వారిపై బిఎల్ఒ విధులకు హాజరు కావాల్సిందేనని రెవెన్యూ అధికారులు ఒత్తిడి చేయడం తగదని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అంగన్వాడీలకు బిఎల్ఒ డ్యూటీలు వద్దు అంటూ స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కలిసి సమస్యను వివరించారు. బిఎల్ఒ డ్యూటీలు చేయ లేము అంటూ మాచవరం మండలం పిన్నెల్లి కి చెందిన అంగన్వాడీలు జేసీను కలిసి వారి సమ స్యలు వివరించారు. అనంతరం మల్లేశ్వరి మాట్లాడుతూ గతంలో అంగన్వాడీలు బిఎల్ఒ డ్యూటీలు చేశారని, పని చేసే క్రమంలో రాజకీయ వేధింపులు, ముఠా తగాదాలతో అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా అనేక సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో బిఎల్ఒ విధులు ఎత్తి వేయడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున పోరాటం చేసిన నేపథ్యంలో బిఎల్ఒ విధులు నిలుపుదల చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సచివాలయ సిబ్బంది కొరత అంటూ అం గన్వాడీలను బిఎల్ఒ విధులకు హాజరు కావాలని మళ్ళీ ప్రభుత్వం చెప్పడం తగదన్నారు.



జేసీతో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు అంగన్వాడీలు. పక్క చిత్రంలో మాట్లాడుతున్న మల్లీశ్వరి

అంగన్వాడీలలో 45 నుండి 50 ఏళ్ల వయసు ఉన్నవారు ఉన్నారని మార్నింగ్ వాక్ అంటూ రాజకీయ పార్టీల నేతలతో కలిసి ఉదయాన్నే గ్రామాల్లో పర్యటించడం మళ్లీ అంగన్వాడీ విధులకు హాజరు కావడం సాధ్యం కాదని, ఈ విషయాన్ని అధికారులు గ్రహించాలని కోరారు. బిఎల్ఒ విధులకు హాజరు కావాల్సింద ేనంటూ అంగన్వాడీలపై రెవెన్యూ అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారని, వారి పట్ల వివక్ష చూపుతున్నారని మండి పడ్డారు. రెవిన్యూ అధికారులు అంగన్వాడీల పట్ల ఇష్టమైన రీతిలో మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మాచవరం తహశీల్దార్, అంగన్వాడి సూపర్వైజర్ తో అంగన్వాడీలను ఉద్దేశించి తన ఇష్టానుసారం మాట్లాడినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. బిఎల్ఒ విధుల గురించి ఒత్తిడి చేస్తే యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

విద్యతోనే భవిష్యత్తు

పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ వైస్ చైర్మన్

ప్రజాశక్తి రెంటచింతల

విద్యతోనే ప్రతి ఒక్కరికి మంచి భవిష్యత్తు లభిస్తుందని, విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ వైస్ చైర్మన్ ఎం ఎస్ఎన్ రాజు అన్నారు. శనివారం మండలంలోని జెట్టిపాలెం, పసర్లపాడు, మల్లవరం, గోలి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 850 మంది బాలబాలికలకు రెండు లక్షల ఇరవై వేల రూపాయలు విలువ చేసే రాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు,పలకలు, ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విద్యకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం.రామకష్ణారెడ్డి జి చంద్రశేఖర్ ఆయా గ్రామాల సర్పంచులు మున్నా చంద్రం రమేష్ పాల్గొన్నారు.

ఆరు కంప్యూటర్లు బహూకరణ

మండల కేంద్రమైన రెంటచింతలలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కు ఎం ఎల్ ఆర్ ఫౌండేషన్ కు చెందిన మోదుగు శ్రీనివాసరెడ్డి రూ. 1,80,000 విలువ చేసే ఆరు కంప్యూటర్లను బహూకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివద్ధి కోసం ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్లు అందజేయడం జరుగుతుందని చెప్పారు.

ఆపిన బస్సు సర్వీసులను పునరుద్ధరించండి

వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం వినతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట నుంచి పలు గ్రామాలకు, సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు గతంలో ఉన్న బస్సు సౌక ర్యాలను పునరుద్ధరించాలని కోరుతూ వినియోగదారుల సంఘం పల్నాడు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి ఎం.ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం నాడు ఆర్.టి.సి డిపో మేనేజర్‌కు ఓ వినతిపత్రం అందజేశారు. బస్టాండ్ లోని ప్రయా ణికుల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావుకు అందజేశారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ చిలకలూరిపేట నుంచి గుంటూరు విజయవాడ రూట్ కు సంబంధించిన, పేట నుంచి పలు గ్రామాలకు వెళ్లే పల్లె వెలుగు బస్సు సర్వీసులను రద్దు చేశారని అన్నారు. దీని కారణంగా గుంటూరు విజయవాడ, చిలకలూరిపేట చుట్టూ పల్లెలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు.



వీరందరూ డిపో నుంచి వచ్చే బస్సుల పైనే ఆధారపడాల్సి వస్తోందని అన్నారు. ముఖ్యంగా మహిళలు,విద్యార్థులు బస్సుల కోసం ఎక్కవ సేపు బస్సుల కోసం వేచిచూడాల్సి వస్తోందని అన్నారు. ఆయా మార్గాల్లో రద్దు చేసిన బస్సు సర్వీసు లను పనరుద్ధరిం చాలని కోరారు. సంఘం ప్రధాన కార్యదర్శి రవి నాయక్, సహాయ కార్య దర్శి విక్రం పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు పెండింగ్ జీతాలివ్వాలి

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని ప్రాంతంలోని పారిశుధ్య కార్మికుల మూడునెలల పెండింగ్ జీతాలు,18 నెలల పి ఎఫ్ వెంటనే చెల్లించాలని రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి కోరారు. అర్థాకలితో పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. అధికారులు, పాలకులు పారిశుధ్య కార్మికుల ఆకలి కేకలు పట్టించుకోవడం లేదని ఆక్షేపించారు. శనివారం తుళ్లూరులో మాట్లాడుతూ కార్మికులు, కార్మిక సంఘం ఆందోళన చేస్తే తప్ప సిఆర్‌డిఎ అధికారులు జీతాలు చెల్లించడం లేదన్నారు. చేసిన పనికి జీతాలు చెల్లించమంటే కార్మికులపై కక్ష సాధిస్తున్నారని మండిపడ్డారు. తక్షణం రాజధాని పారిశుధ్య కార్మికుల మూడు నెలల పెండింగ్ జీతాలు, 18 నెలల పీఎఫ్ చెల్లించకపోతే మరో దశ పోరాటానికి రాజధాని పారిశుధ్య కార్మికులను సన్నద్ధం చేస్తామని రవి హెచ్చరించారు.

దుర్భాషలాడుతున్న శానిటేషన్ కో ఆర్డినేటర్ : జీతాలు సకాలంలో చెల్లించకపోగా,మహిళా కార్మికులను శానిటేషన్ కో ఆర్డినేటర్ నరసింహారావు దుర్భాషలాడుతూ మానసిక క్షోభకు గురిచేస్తున్నారని రవి చెప్పారు. పనిలో నుండి తొలగిస్తానంటూ బెదిరింపులకు దిగుతు న్నాడని, మహిళా కార్మికులను అనరాని మాటలు అంటున్నాడని మండి పడ్డారు. నరసింహారావు వేధింపులపై గతంలోనే సిఆర్‌డిఎ కమిషనర్‌కు కార్మిక సంఘం, కార్మికులు ఫిర్యాదు చేశారని చెప్పారు. ఇప్పటివరకు నరసింహారావు పై అధికారులు స్పందించి, నరసింహారావు పై చర్యలు తీసుకుని రాజధాని గ్రామాల శానిటేషన్ బాధ్యతల నుండి తొలగించాలని రవి డిమాండ్ చేశారు. మహిళా కార్మికుల పట్ల వేధింపులు ఆపకపోతే మానవ హక్కుల సంఘానికి నరసింహారావు పై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

రైతు సదస్సు జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి : కొండవీటి వాగులో పెద్దఎత్తున పేరుకపోయిన తూటుకాడ, గుర్రపుడెక్క తొలగించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు కోరారు. సోమవారం ఉండవల్లి గుహల వద్ద జరిగే కొండవీటి వాగు ముంపు ప్రాంత రైతు సదస్సును జయప్రదం చేయాలని శనివారం పెనుమాక గ్రామంలో రైతు సంఘం నాయకులు పర్యటించారు. వాగులో పేరుకుపోయిన మేటలు ప్రవాహానికి అడ్డంగా ఉండటంతో నీరు నిలబడి పంట పొలాలకు ముంపు ఏర్పడబోతుందని హెచ్చరించారు. సోమవారం జరిగే సదస్సుకు రైతులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా కార్యదర్శి కళ్లం రాజశేఖరరెడ్డి, రైతు సంఘం రాజధాని నాయకులు కె.ఈశ్వరరెడ్డి, ఎస్‌కె పీరూసాహెబ్, సాంబిరెడ్డి, వీరాస్వామి పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మంగళగిరి : మున్సిపల్ కార్మికులు, మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 7వ తేదీ గుంటూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, ఎంటిఎంసి యూనియన్ కమిటీ నాయకులు ఎస్ ఎస్ చెంగయ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలో ఉన్న కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

కౌన్సిల్ తీర్మానాలకు ప్రాధాన్యత ఇవ్వాలి : మేయర్

ప్రజాశక్తి-గుంటూరు



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్

కౌన్సిల్ సమావేశాల్లో కార్పొరేటర్ల ప్రతిపాదనలు, కౌన్సిల్ తీర్మానాల అమలుకు అధికారులు అధికప్రాదాన్యత ఇవ్వాలని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు అన్నారు. శనివారం మేయర్ ఛాంబర్‌లో కౌన్సిల్ తీర్మానాలు ప్రతిపాదనల అమలుపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో మేయర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమయ్యే ప్రజాప్రతినిధులు గుర్తించిన ప్రజోపయోగ అభివద్ధి పనులను కౌన్సిల్‌లో ప్రస్తావిస్తారని, కౌన్సిల్ తీర్మానాలకు అనుగుణంగా అధికారులు వాటిని అమలు చేసినప్పుడే నగరం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నార.నగరంలో పలు ప్రధాన వీధులలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను రోడ్లు వారీగా సమీక్షించి, ఆయా ప్రాంతాలలో విస్తరణ ప్రభావిత భవనాలకు నష్ట పరిహారం, టి.డి.ఆర్ బాండ్ల వివరాలు అడిగి, త్వరితగతిన వంద శాతం బాండ్లు అందజేయాలన్నారు. రోడ్డు విస్తరణకు సంబంధించి కోర్టు కేసులు ఏమైనా ఉంటే స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో వాటిని పరిష్కరించాలన్నారు. మీడియా డివైజ్ డిస్‌ప్లే ఫీజులను నూరు శాతం వసూలు చేయాలన్నారు. నగరంలో అనధికార హోర్డింగులు లేకుండా, ఏర్పాటు చేసిన ప్రతి హోర్డింగ్, బోర్డులకు క్యూ.ఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ రద్దీ పెరుగుచున్న దష్ట్యా రోడ్లపై ఆక్రమణలను తొలగించాలన్నారు. కౌన్సిల్లో తీర్మానం చేసిన నూతన డోర్ నెంబర్ల గజిట్ మేరకు వార్డు సచివాలయాల వారీగా డోర్ నెంబర్ల కేటాయింపు ప్లానింగ్ సెక్రెటరీల ద్వార వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎసిపిలు అశోక్‌కుమార్, బాబూరావు, అజయ్‌కుమార్, సూపరింటెండెంట్ పోలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

23 నుండి అధికార భాష వారోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్ర అధికార భాష కమిషన్ సభ్యుడు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు శనివారం జిల్లా కలెక్టర్ యం.వేణుగోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి దుస్సాలువాతో సన్మానించారు. ఆగస్టు 29న గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని అధికార భాషా దినోత్సవాన్ని 23వ తేదీ నుండి 29వ వరకు వారంరోజులపాటు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో గుంటూరు జిల్లాలోనూ ఈ ఉత్సవాలను అధికార భాష కమిషన్, గుంటూరు జిల్లా యంత్రాంగం సంయుక్తంగా నిర్వహించాలని కత్తి వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్‌ను కోరారు. గుంటూరులోని శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అధికార భాష దినోత్సవం ఉత్సవాలలో భాగంగా ఆగస్టు 26న నిర్వహించే కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లకు సహకారం అందించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సాహితీవేత్త, కళా రత్న ప్రముఖ గుంటూరు నగర ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ రమణ యశస్వి, నగర సాహితీ వేత్త కవయిత్రి మొగిలిపాలెం శ్రీలక్ష్మి , వ్యాపారవేత్త ఆర్థిక శాస్త్ర నిపుణురాలు కష్ణవేణి ఉన్నారు.

7,8 తేదీల్లో కలెక్టరేట్ వద్ద వీఆర్ఎల ధర్నా

ప్రజాశక్తి-పెదకాకాని

గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆగస్టు 7, 8 తేదీల్లో గుంటూరు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో జిల్లాలోని గ్రామ రెవెన్యూ సహాయకులంతా పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పూర్వ జిల్లా గౌరవ అధ్యక్షులు వై నేతాజీ పిలుపునిచ్చారు. పెదకాకాని మండల తహసీల్దారు పి రత్నం కి ఆ మేరకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పైగా దాటినా వీఆర్ఏల ఏ సమస్య పరిష్కారం చేయకపోగా ఉన్న సౌకర్యాలను కూడా రద్దు చేస్తున్నదని అన్నారు. గత నాలుగేళ్లుగా అనేకసార్లు ప్రభుత్వ అధికారులు మంత్రులు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు తదితరులకు విజ్ఞప్తులు చేయడం జరిగిందని మండల జిల్లా రాష్ట్రస్థాయిలో వివిధ రూపాల్లో పోరాటాలు చేసిన ప్రభుత్వం స్పందించకపోగా అదనంగా చేసేదేమీ లేదని చెబుతున్నదని అన్నారు పోరాడి సాధించుకున్న డీఎను కూడా ఈ ప్రభుత్వం అమలు చేయలేదని 15 వేల రూపాయలు ఇస్తానన్న వాగ్దానం కూడా నెరవేర్చలేదని అన్నారు ప్రమోషన్ల



తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నేతాజీ, శివాజీ తదితరులు

విషయంలోనూ డిగ్రీ విద్యార్హత ఉండాలని చెబుతూ మోకాలు అడ్డుతున్నదని నామినీలుగా అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేస్తామన్న వాగ్దానము అమలు చేయలేదని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమ మంగళవారాల్లో జరిగే కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాల్లో అత్యధిక సంఖ్యలో వీఆర్ఏలు పాల్గొనడం ద్వారా ప్రభుత్వానికి తమ సత్తా సత్తా చాటాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సంఘం మండల గౌరవ అధ్యక్షులు ఎన్ శివాజీ మండల నాయకులు బి సురేష్ కుమార్ జ్యోతి బాబు వై పద్దయ్య పాల్గొన్నారు .

బహుముఖ ప్రజ్ఞాశాలి వేదయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-గుంటూరు

ఉత్తమ ప్రభుత్వ అధికారిగా, రంగస్థల నటుడిగా, సాహితీ వేత్తగా, సామాజిక సేవకుడిగా చివరి శ్వాస వరకూ విలువలతో కూడిన జీవితం గడిపిన జీవించిన బిళ్ల వేదయ్య ధన్యజీవి అని వక్తలు పేర్కొన్నారు. గుండెపోటుతో మరణించిన వేదయ్య భౌతిక ఖాయానికి శనివారం స్థంబాల గరువు మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించారు. తొలుత హరిహరమహల్ థియేటర్ సమీపంలోని ఆయన నివాసం వద్ద సంస్మరణ సభ నిర్వహించారు. ఈసభలో సాహితీవేత్తలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేదయ్య గుణగణాలను కొనియాడారు. ఈ సభకు అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అధ్యక్షత వహించారు. సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ గుర్రం జాషువా సాహిత్యంపై లోతైన అధ్యయనం చేశారని, సమ్యుడు, సామాజీక సృహ కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. వేదయ్య ఆశలను కొనసాగించటమే ఆయనకు అర్పించే ఘన నివాళి అని అన్నారు. పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సంఘంలో సుమారు 25ఏళ్లపాటు పనిచేసి, సంఘానికి గైడ్‌గా వ్యవహరించారన్నారు. ప్రజా నాట్యమండలి పూర్వ జిల్లా కార్యదర్శి కాళిదాసు మాట్లాడుతూ మంచి సహృదయం కలిగిన గొప్ప వ్యక్తిని గుంటూరు నగరం కోల్పోయిందని పేర్కొన్నారు. కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తి అన్నారు. అరసం నాయకులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జాషువా సాహిత్యంపై సాధికారత కలిగిన సాహితీవేత్త అని పేర్కొన్నారు. వేదయ్య



సంస్మరణ సభలో మాట్లాడుతున్న పాశం రామారావు, తదితరులు

కుమారుడు అశోక్ మాట్లాడుతూ తన వ్యక్తిత్వంతో ఎంతో మంది అభిమానం సంపాదించుకున్నారన్నారు. వేదయ్య ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు. ఆయన పేరుతో ప్రతి ఏటా సాహితీ పురస్కారం అందిస్తామని ప్రకటించారు. ఏఎన్‌యు రిటైర్డ్ ప్రొఫెసర్ శామ్యూల్, డిబిఎఫ్ నాయకులు కొరివి వినయ్‌కుమార్, ప్రముఖ న్యాయవాది వై.కోటేశ్వరరావు, విరసం నాయకులు రుక్మిణి, సీనియర్ సిటిజన్స్ నాయకులు ఎన్.తిరుపతయ్య, పెన్షనర్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభుదాసు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నాయకులు గని, రచయితల సంఘం నాయకులు సుబాని, తదితరులు హాజరై నివాళులర్పించారు. ప్రజా గాయకుడు పి.విరమణ అభ్యుదయ గేయాలు ఆలపించారు.

డాక్టర్ యాస్మిన్‌కు సన్మానం

ప్రజాశక్తి-గుంటూరు



వైద్య ఆరోగ్యశాఖలో అడిషనల్ లెప్రసీ అండ్ ఎయిడ్స్ డైరెక్టర్‌గా, రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ సర్వీసెస్‌గా పదవీ విరమణ చేసిన డాక్టర్ జొన్నలగడ్డ యాస్మిన్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణబాబు, ఇతర అధికారులు సన్మానించారు. యాస్మిన్ జిల్లాలో డిఎంఅండ్‌హెచ్‌గా పనిచేసి, కోవిడ్ సమయంలో ముందుండి నడిపారన్నారు. యాస్మిన్‌ను సన్మానించిన వారిలో డిపిఎంఒ డాక్టర్ సిహెచ్.రత్నమన్మోహన్, డిఎల్‌ఒ డాక్టర్ బి.సుబ్బారావు, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ జయరామకృష్ణ, సిబ్బంది, శంకర కంటి ఆసుపత్రి ప్రతినిధులు, పాల్గొన్నారు.



వర్సిటీ ఎస్ఎఫ్ఐ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నూతన ఎస్ఎఫ్ఐ కమిటీ 17 మంది సభ్యులతో ఎన్నుకున్నట్టు ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా కార్యదర్శి ఎం కిరణ్ శనివారం తెలిపారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా సంతోష్, కె ఆదిశేషులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఉపాధ్యక్షులుగా ప్రవీణ్, ఎన్ సామ్, సహాయ కార్యదర్శిగా మనోజు, బాలాజీ, శ్రావణ్, పవన్ సాయి, గర్ల్స్ కన్వీనర్‌గా సురేఖ, కో కన్వీనర్‌గా ఊర్మిళా, సుష్మితలతో పాటు మరికొంత మందిని కమిటీ సభ్యులుగా ఎన్నికున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తెలిపారు. యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పనిచేసేందుకు కమిటీ సిద్ధంగా ఉందని నూతన కమిటీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే రుపస్, భరత్ చంద్ విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



రూ.35 లక్షలతో రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని బ్రహ్మానందపురంలో మసీదు సెంటర్ నుంచి రామయ్య కొట్టు వరకు రూ.35 లక్షలతో తారు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నిర్మాణ పనులను శనివారం స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ నెలాఖరుకు రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. తాడేపల్లి బైపాస్‌రోడ్డు మదర్ థెరిస్సా కాలనీలో 700 మీటర్ల పొడవుతో రూ.40లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ నెల పదో తేదీ నాటికి రోడ్డును అందుబాటులోకి తేవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి డేవిడ్‌రాజు, డిఇ కృష్ణారెడ్డి, ఎఇతో పలువురు ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్లాట్‌ఫారం రిక్షాలు అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి : పెనుమాక గ్రామానికి చెందిన జి.కోటనాయక్, వి.సాంబశివరావులకు స్థానిక వైసిపి నాయకులు శనివారం ప్లాట్‌ఫారం రిక్షాలు అందజేశారు. రిక్షాలు తన జీవనాధారానికి అవసరమని ఎమ్మెల్యేను కోరడంతో ఆయన వెంటనే స్పందించి ఏర్పాటు చేసినట్లు లబ్ధిదారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దామేశ్వరరెడ్డి, బి.నాని తదితరులు పాల్గొన్నారు.

పులిచింతల రిజర్వాయర్‌లో చేప పిల్లల వేసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-అచ్చంపేట



రాష్ట్రంలో మత్స్యకారుల జీవితాలకు జగనన్న పాలనలోనే నమ్మకమైన భరోసా లభిస్తోందని స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గురువారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో పులిచింతల రిజర్వాయర్ లో రూ.45 లక్షల విలువైన 30 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ.. గతంలో ఏదైనా ప్రమాదం జరిగితే మత్స్యకారులకు ఎక్స్ గ్రేషియా కేవలం 2 లక్షలు మాత్రమే అందేదని.. కానీ జగనన్న పాలనలో అది రూ.10 లక్షలకు పెంచామన్నారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి మత్స్యకారుడికి పెన్షన్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 3 వేల మందికి పైగా ఆక్వా రైతులకు సబ్సిడీపై నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్నామన్నారు. కరోనా కష్టకాలంలో విదేశాలు చ్చేపల దిగుమతులు రద్దు చేసుకోవడంతో ఆక్వా రైతులు పెద్దఎత్తున నష్టపోయారన్నారు. అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డొమెస్టిక్ మార్కెట్ ఏర్పాటు చేసి.. చేపల అమ్మకాల కోసం షాపులు ఏర్పాటు చేశారన్నారు. దీని ద్వారా మత్స్యకారులు లాభాలు పొందుతున్నారన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ సుపరిపాలన అందిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా మత్స్యశాఖ అధికారి సంజీవరావు , పులిచింతల ప్రాజెక్టు డ్యాం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గుణకర రావు పాల్గొన్నారు.

అమరావతి-బెల్లంకొండ రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి బెల్లంకొండ డబల్ లైన్ రోడ్లను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శనివారం పరిశీలించారు జూపూడి మునగోడు మధ్య జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యత తీరును అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత విషయంలో రాజీ పడొద్దు అని ఇరు మండలాలను కలుపుతూ 149 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఏవైనా సమస్యలు ఉంటే తన దష్టికి తీసుకురావాలని అన్నారు రోడ్డు పనులు విధానంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు.



జాతీయ నులిపురుగుల దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమరావతి

ఈనెల 10వ తేదీ జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శనివారం పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు రీజనల్ డైరెక్టర్ గుంటూరు జోన్ జి . శోభారాణి మాత్రల పంపిణీ మరియు గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమముకు మండల అభివద్ధి అధికారి అమరావతి కార్యాలయంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరావతి మండలంలో ఉన్న 14357,1 నుండి 19 సంవత్సరంలోపు పిల్లలకు నులిపురుగు మాత్రల పంపిణీ జరుగుతుందని తెలియజేశారు. చప్పరించు మాత్రను మింగటం వలన పిల్లలలో నులిపురుగుల వలన వచ్చు రక్తహీనత నిస్సత్తువ ఎదుగుదల లోపం వంటి లోపాలను అరికట్టవచ్చని తెలియజేశారు.

ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీపై సమీక్ష

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే భారత్ ఆర్మీ రిక్రూట్ మెంట్ (అగ్నిపథ్) ర్యాలీ కార్యక్రమాన్ని పల్నాడు జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. నరసరావుపేట కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలునుంచి సంబంధిత శాఖల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, కల్నల్ పునీత్ లు కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా అగ్నిపథ్ పథకం ద్వారా ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహించి, అభ్యర్థులే ఎంపిక చేయనున్న నేపథ్యంలో తరలివచ్చే అభ్యర్థుల కోసం అన్ని వసతి ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. ఇప్పటికే నరసరావుపేట పట్టణంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్టేడియం ను ర్యాలీ రిక్రూట్ మెంట్ కి సంబంధించి ఏర్పాట్లను చేస్తూ పర్యవేక్షిస్తున్నారు. ఆర్మీ అధికారుల వసతి కోసం ఎస్.ఎస్.ఎన్ కళాశాల బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధికారులు వివరించారు.పలు జిల్లాల నుంచి ఆర్మీ రిక్రూట్ మెంట్ కు వచ్చే అభ్యర్థుల కోసం బారికేడ్స్, విద్యుత్ సౌకర్యం, తాగునీరు, తాత్కాలిక మొబైల్ మరుగుదొడ్లు, వైద్య సహాయ కేంద్రం తదితర ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, వైద్య ఆరోగ్యశాఖ, రహదారులు, భవనాల శాఖ, మున్సిపల్ శాఖ, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న జెసి ఎ.శ్యాంప్రసాద్

పంట కోత ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రయోజనాలు రైతులకు అందించేందుకు దిగుబడి ఆధారిత అంచనా ఆవశ్యకతను రైతులకు క్షేత్రస్థాయిలో వివరించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ మురళి అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పంట కోత ప్రయోగం ప్రణాళిక మరియు వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బందికి జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ అధ్యక్షత వహించారు.

శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ఉచిత పంటలు బీమా పథకం అమలు చేసేందుకు రైతులకు బీమా పరిహారం చెల్లించేందుకు వరి కంది పం టలను పంటకోత ప్రయోగాలు దిగుబడి కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. కౌలు రైతులు రైతు భరోసా పథకం కింద లబ్ది పొందు టకు సోమవారం చివరి రోజు అయిన నేపథ్యంలో మండల, గ్రామ స్థాయి సిబ్బంది కౌలు రైతు కార్డులు పొందుటకు రైతులకు అవగాహన కల్పించాలని , నిర్దేశించిన 55613 సిపిఆర్సీ లక్ష్యంలో 90 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కంది పంట విస్తీర్ణం పెంచుటకు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశిం చారు. మండల తహశీల్దార్లు, బ్యాంక్ అధికారులతో సమన్వయం చేసుకొని గ్రూపుల ను ఏర్పాటు చేసి కౌలు రైతులకు రుణాలు ఇప్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి బిజె బెన్ని మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వ్యవసాయ ఉద్యాన సహా యకులు పంట కోత ప్రయోగాలు జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. మిరప పంట ఈ ఏడాది దిగుబడి పంటల బీమా పథకం కింద చేర్చు టకు రాష్ట్ర స్థాయిలో చర్చిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పల్నాడు జిల్లా డిఇఎస్ఓ కె.ముక్తేశ్వరావు,ఎస్ఒపి మాలతీదేవి, గురజాల డివిజనల్ డిప్యూటీ స్టాటికల్ అధికారి ఎండి ఆయుబ్ మాట్లాడారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్, ప్రక్కన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి

టిడిపి సానుభూతిపరులపై దాడి అమానుషం

టిడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల నియోజకవర్గంలో వైసిపి నాయకులు పోలీసులను అడ్డం పెట్టుకుని చేస్తున్న దౌర్జన్యాలు ఎక్కువ కాలం సాగవని తెలుసుకోవాలని తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి హెచ్చరించారు. వైసిపి నాయకుల దాడిలో గాయపడిన వెల్దుర్తి మండలం బోదిలవీడు గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి కోటయ్య, అతని కుటుంబ సభ్యులకు మాచర్ల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స జరుగుతుండగా వారిని శనివారం బ్రహ్మారెడ్డి పలువురు పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంరం మాచర్ల ప్రభుత్వ వైద్యశాల వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ బోదిలవీడులో వైసిపి నాయకులు అధికార పార్టీ అండ దండలు చూసుకోని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపికి చెందిన గ్రామ ఉప సర్పంచి నంబూరి క్రిష్ణరావు వారి ఇంటి సమీపంలో ఉన్న కోటయ్య కుటుంబంపై వరస దాడులు చేయటం చూస్తుంటే పోలీసులు మిన్నకుండటం ఎంత వరకు న్యాయమో చెప్పాలన్నారు. నంబూరి క్రిష్ణరావుకి చెందిన ఎద్దు కోటయ్య పశువుల కొట్టంలోకి వచ్చిందనిం, దీనిపై కోటయ్య భార్య మల్లేశ్వరి క్రిష్ణరావుని ఈ విషయమై ప్రశ్నించగా మాటామాటా పెరగటంతో మల్లేశ్వరిని క్రిష్ణరావు వారి కుటుంబ సభ్యులు దాడి చేసి కొట్టారన్నారు. దీంతో మల్లేశ్వరి కుమార్తెలు సౌజన్య, సునీతలు తన తల్లిని కొట్టొదంటూ అడ్డుపోగా వారిపై కూడా దాడి చేశారని, ఈ సంఘటన గ్రామంలో గురువారం జరిగిందని అన్నారు. ఈ దాడిలో కోటయ్య కుమార్తె సునీత తలను రోడ్డుకు వేసి కొట్టటంతో బలమైన దెబ్బలు తగిలినట్లు వివరించారు. అది చూసి సునీత చనిపోయిందని అనుకోని క్రిష్ణరావు కుటుంబ సభ్యులు వారిని విడిచి వెళ్ళినట్లు తెలిపారు. కోటయ్య కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు నమోదు చేయలేదన్నారు. వైసిపి నాయకులకు పోలీసులు ఏకపక్షంగా కొమ్ము కాస్తున్నట్లు విమర్శించారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తారా అంటూ క్రిష్ణరావు కుటుంబ సభ్యులు మరో మారు కోటయ్యపై దాడి చేయటం దుర్మార్గమైన చర్య అని అన్నారు. బ్రహ్మారెడ్డి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కుర్రి శివనాగిరెడ్డి, రవి, రాజబోయన మధు, ఆంజి, సిద్దయ్య పాల్గొన్నారు.

టిడిపి నిరసన

ప్రజాశక్తి-బెల్లంకొండ

బెల్లంకొండ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పుంగనూరులో జరిగిన చంద్రబాబుపై పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడులపై నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి, వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీల నిర్మాణాలు వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు అధికారులను ఆదేశించారు. సత్తెనపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి షేక్ యలవర్తిపాటి జైబూన్ బి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో వుండాలని వారికి కావలసిన ఎరువులు పురుగుమందుల విత్తనాలు అందుబాటులో వవుంచాలని సూచించారు. వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం వున్నందున వైద్యాధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అద్భుత రీతిలో జరిగిందని, సత్తెనపల్లి మండలంలో కూడా లబ్ధిదారులకు అవసరం అయిన సర్టిఫికెట్స్ ను అందించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. పౌరసేవలు వేగవంతం గా ప్రజల చెంతకు చేర్చడం లో, సమస్యల పరిష్కారం లో భాగస్వాములు అయిన అధికారులు అందరికీ ఆయన అభినందనలు తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం ప్రతి గ్రామంలో ఎస్ డబ్ల్యుపిసి షెడ్ల నిర్వహణను సక్రమంగా చూడాలని కోరారు.ఎంపీపీ జై బూన్ బి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అధికారులు అమలు చేయాలన్నారు. వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు వారి శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాలగురించి ప్రజా ప్రతినిధులకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ జీవి సత్యనారాయణ మార్కెట్ యార్డు చైర్మన్ పెండెం బాబురావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ లు ఎంపిటిసులు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా / యడ్లపాడు

రసాయనాలు విచక్షణా రహితంగా వాడటం వలన భూసారం కోల్పోయి పంట దిగుబడులు తగ్గుతున్నాయని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె .అమలకుమారి అన్నారు. శనివారం మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో సేర్ప్ , రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సాగు విధానంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ ఇంటి పరి సరాల ప్రాంతంలో ఖాళీగా ఉన్న రెండు లేదా మూడు సెంట్లు భూమిలో సూర్య మండలం మోడల్ విధానంలో పలు రకాలైన ఆకుకూరలు, పండ్లు, దుంపజాతి, తీగ జాతి, కూరగాయలను ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించడం వలన ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందవచ్చని అన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-అచ్చంపేట



గ్రామాలలో మహిళలకు కుట్టుమిషన్‌పై శిక్షణ ఇచ్చి, వారి కుటుం బాలకు జీవనో పాధి పెంపొందించుకు నేందుకు వాటిని పంపిణీ చేయటం అభి నందనీయమని అచ్చంపేట మండల జడ్పిటిసి తుమ్మ విజయ ప్రతాపరెడ్డి అన్నారు స్నేహ హస్తాలు ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో చేరుకుంపాలెంలోని వేంకటేశ్వర కమ్యూనిటీ హాల్ నందు 60 రోజుల మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ముగింపు వేడుకలు జరిగింది. ఇందులో భాగంగా శనివారం 7 లక్షల జయంతో 50 మంది మహిళలను 10 వేల రూపాయల విలువ గల కుట్టుమిషన్లను ఉచితంగా పంపిణీ చేశారు. స్నేహ హస్తాల ఫౌం డేషన్ ప్రతినిధి అనుమోలు బాలమురళీకృష్ణ, ఇస్రో /నాసా మాజీ శాస్త్రవేత్త చందు.సాంబశివరావు, సర్పంచ్ అనురాధ పాల్గొన్నారు.



విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సుప్రీం కోర్టు న్యాయవాది ఆదిత్య భరత్ మనుభర్వాలా

ఉమ్మడి క్రిమినల్ కోడ్‌పై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

భారతదేశ మంటేనే ఎన్నో మతాలు, విభిన్న ఆచారాలు, సాంప్రదాయాలు, భిన్నత్వాలకు నెలవు అని భారత ప్రభుత్వం తరుపు సుప్రీం కోర్టు న్యాయవాది ఆదిత్య భరత్ మనుభర్వాలా అన్నారు. సుప్రీం కోర్టులో యూనియన్ ఆఫ్ ఇండియా తరుపున న్యాయవాది, భారతదేశంలోని అతి పిన్న వయస్కుడైన ప్రపంచ శాంతి రాయబారి అయిన ఆదిత్య భరత్ మనుభర్వాలా కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీని శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన న్యాయ శాస్త్ర విద్యార్థులకు ఏకరూప పౌరస్మృతి గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఇప్పటికే ఉమ్మడి క్రిమినల్ కోడ్ అమల్లో ఉందని, నేరాలకు పాల్పడే వారికి మతం, సమాజిక అంశాలతో సంబంధం లేకుండా శిక్షలు అమలవుతున్నాయన్నారు. ఏకరూప పౌరస్మృతి కూడా ఒకరకంగా ఇలాంటిదే అయినప్పటికీ చాలా క్లిష్టమైన విషయమని అన్నారు. ప్రజల వ్యక్తిగత వ్యవహారాలైన పెళ్లి, విడాకులు, ఆస్థి పంపకాలు, దత్తత వంటి అంశాల్లో మతానికి, సామాజిక అంశాలకు సంబంధం లేకుండా ఒకే విధమైన చట్టాన్ని తీసుకురావడమే ఏకరూప పౌరస్మృతి అని వివరించారు. భారత్ లో ప్రస్తుతం మతం ఆధారంగా వ్యక్తిగత చట్టాలు అమల్లో ఉన్నాయన్నారు. వాటన్నింటినీ తొలగించి, వాటి స్థానంలో ఒకే ఒక్క చట్టాన్ని తీసుకురావడమే ఉమ్మడి సివిల్ కోడ్ క్రిందకు వస్తుందన్నారు. అనంతరం ఆయన కెఎల్ న్యాయ కళాశాల అధ్యాపకులకు ఆయా చట్టాల గురించి న్యాయ శాస్త్ర విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళిక గురించి చర్చించారు.

ఎపిఎస్ఆర్ఎం వర్సిటీలో ప్రత్యేక సమావేశం

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్



అంతర్జాతీయ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఏపీ ఎస్ఆర్ఎం యూని వర్సిటీలో కొనసాగుతున్న విద్యా విధానం ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి కొనియాడారు. యూనివర్సిటీలో శనివారం ఉదయం వివిధ దేశాల రాయబారులు, దౌత్య, విద్యా వేత్తల ప్రత్యేక సమావేశం జరిగింది. ప్రపంచంలో అత్యున్నత విద్యను భారతదేశం అందిస్తోందని గాంబియా హైకమిషనర్ ముస్తఫా జవర్ పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్య అవకాశాలపై చర్చాగోష్టి నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో గాంబియా హైకమిషనర్ ముస్తఫా జవర్ మాట్లాడారు. గాంబియా విద్యార్థుల ప్రయోజనార్థం తయారు చేసిన అవగాహన ఒప్పందంపై ఎస్ఆర్ఎం, గాంబియా హైకమిషన్ సంతకాలు చేశారు.

ర్యాగింగ్ సంస్కృతి ఉండకూడదు

ప్రజాశక్తి-తెనాలి



మాట్లాడుతున్న న్యాయమూర్తి పి.రాజశేఖర్

కళాశాలల్లో సీనియర్, జూనియర్ విద్యార్థులు పరస్పర సహకారంతో కలిసి మెలిసి ఉండాలని, ర్యాగింగ్ సంస్కృతికి దూరం గా ఉండాలని ప్రిన్సిపల్ జూని యర్ సివిల్ జడ్జి పి.రాజశేఖర్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఎన్‌విఆర్ ఇంజనీరింగ్ కళాశాల్లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. రాజశేఖర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం కళాశాలల్లో ఈ సంస్కృతి పూర్తిగా నిషేధమన్నారు. విద్యార్థులు కళాశాల్లో చేరే టపుడే వారి నుంచి, వారి పేరెంట్స్ నుంచి యాంటి ర్యాగింగ్‌పై అండర్ టేకింగ్ తీసుకోవటం, ర్యాగింగ్‌కు పాల్పడితే తీసుకునే కఠిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వేణుగోపాల రావు, న్యాయవాది ఎన్‌వి మహేశ్వర రావు, డాక్టర్ మంజరి, కళాశాల ప్రిన్సిపల్ ఎ.రామారావు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది మహబూబ్, వై.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మురుగునీరు కలవకుండా చూడండి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎం టి ఎం సి పరిధిలోని ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం పంట కాలువలో మురుగునీరు కలవడం పంటలు పండక, పొలాలను పాడు పెట్టుకునే పరిస్థితి దాపురించిందని, ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం పంట కాలువలో మురుగు నీరు చేరకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి శనివారం ప్రకటనలో అధికారులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిర్రావూరి నుండి నూతక్కి వెళ్లే రోడ్డు వేసే క్రమంలో రోడ్డు ప్రక్కన గల డ్రైనేజీ తూములు పూడుకు పోవడం వలన వర్షపు నీరు



ఇటీవల కురిసిన వర్షాలకు పంట పొలాలలో నిలిచిన నీరు



ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం వంటకాలవలో మురుగునీరు కలుస్తుండటంతో నిరుపయోగంగా మారిన పొలాలు

బయటకు పోయే వీలు లేకపోవడంతో సుమారు 60 ఎకరాల ఎదబెట్టిన వరి పొలం మునిగిపోయిందని ఆయన విమర్శించారు. వెంటనే చిర్రావూరు నుండి నూతక్కి వెళ్ళు రోడ్డు కి సైడు మురికి కాలువలు తీసి, తూములు వేయడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. అధికారులు వెంటనే జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించాలని సిపిఎం తాడేపల్లి మండల కమిటీ విజ్ఞప్తి చేస్తుందని ఆయన అన్నారు.

బిటి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు రూరల్ గ్రామమైన ఉప్పరపాలెం గ్రామం లో రూ.25 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాల్గొని ప్రారంభించారు. ఉప్పరపాలెం గ్రామం నుండి భారతీ నగర్ వరకు బుల్లెట్ పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలకు ల్లప్పుడూ ముందుంటామని అన్నారు. . కార్యక్రమంలో పొన్నూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బి. పద్మ లీలా, సర్పంచ్ ఎం. తిరుపతయ్య



, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎ.వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ దుర్గారావు, మాజీ సొసైటీ ప్రెసిడెంట్ వెంకట రమణ ,సొసైటీ ప్రెసిడెంట్ బుజ్జి , పరమాత్మ ,సుధాకర్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

యవ శిల్పి కాటూరి రవిచంద్రకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణంలోని సూర్య శిల్పశాలకు చెందిన యువశిల్పి కాటూరి రవి చం ద్రను సినీ నిర్మాత, నటుడు కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు సత్కరించారు. రూరల్ గ్రామం బుర్రి పాలెంలో గ్రామస్తులు, అభిమానులు కలిసి ఏర్పాటు చేసిన కృష్ణ విగ్రహాన్ని రవిచంద్ర తయారు చేశారు. ఆయన అంతర్జాతీయ శిల్పి కాటూరి వెంకటేశ్వం రావు తనయుడు. అగ్నిపర్వతం చిత్రంలో కృష్ణ జమదగ్ని పాత్రలో నటించారు. ఆపాత్రలో అతని వేషదారణ రూపంలో కృష్ణ శిల్పాన్ని రూపొందించారు. అభిమానులు,



రవిచంద్రను సత్కరిస్తున్న ఆదిశేషగిరిరావు

అతిథులు, సందర్శకులను విగ్రహం విశేషంగా ఆకట్టుకుంది. విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆదిశేషగిరిరావు శిల్పి రవిచంద్రను అభినందించి, సత్కరించారు. కార్యక్రమంలో నటుడు సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నిరసన, ర్యాలీ

ప్రజాశక్తి-మంగళగిరి

పుంగనూరులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గాన్ని అడ్డగించడం, తెలుగుదేశం వారిపై దాడి చేయడం నిరసిస్తూ శనివారం మంగళగిరిలో టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు జరుగుతుందని విమర్శించారు. పోలీసుల సమక్షంలో దాడి జరిగినప్పటికీ పోలీసులు ప్రేక్షకు పాత్ర వహించారని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, కాంద్రు శ్రీనివాసరావు, ఎ.భూలక్ష్మి, ఎ.జయ సత్య, టి జానకి దేవి, జి ధనుంజయ రావు, దామర్ల రాజు, తోట పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

చిత్తూరు జిల్లా పుంగనూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటను వైకాపా నేతలు అడ్డుకోవడం మరియు పోలీసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై లాఠీ చార్జ్ చేయటాన్ని నిరసిస్తూ శనివారం సాయంత్రం పొన్నూరు పట్టణంలోని ఐలాండ్ సెంటర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, బండ్లమూడి బాబురావు పొన్నూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పోల్ మేనేజ్మెంట్



కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంటరీ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన

ప్రజాశక్తి- ఫిరంగిపురం

మండలంలోని నుదురుపాడులోని పత్తి పంట ను గుంటూరు ఏరువాక కోఆర్డినేటర్ గంధం కిషోర్, సీనియర్ కీటక విభాగ శాస్త్రవేత్త నగేష్,జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ ఉపసంచాలకులు పెరవలి రామాంజనేయులు శనివారం సందర్శించారు. రైతులకు తగు సూచనలు చేశారు.



షూటింగ్ బాల్ పోటీలకు తాడికొండ విద్యార్థి

ప్రజాశక్తి-తాడికొండ



స్థానిక శ్రీ వెల్లంకి వెంకటప్పయ్య హైస్కూల్ లో 9 వ తరగతి చదువుతున్న మార్కం పూడి రాంప్రకాష్ షూటింగ్ బాల్ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడుపెరికల దేవ రాజు శనివారం తెలిపారు.ఆగష్టు 4 వ తేదీన గుంటూరు విజేత ఐటీ స్కూల్ లో జరిగిన గుంటూరు జిల్లా షూటింగ్ బాల్ జూనియర్స్ 17 ఏళ్ల లోపు జిల్లా టీం సెలక్షన్స్ జరిగినట్లు చెప్పారు.ఈ నెల 11 నుండి 13 వరకు నెల్లూరు లో జరిగే స్టేట్ మీట్ లో గుంటూరు జిల్లా టీమ్ కు రాంప్రకాష్ ప్రాతినిథ్యం వహించనున్నట్లు తెలిపారు.విద్యార్థికి తర్ఫీదు ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయుడు సుంకర శ్రీనివాస్ ప్రత్యే అభినందనలు తెలిపారు. రాంప్రకాష్ ని హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, కమిటీ అభినందించింది.



బాలింతలకు వైఎస్ఆర్ పోషణ కిట్లను పంపిణీ చేస్తున్న జడ్పిటిసి కందుల సిద్దయ్య

పౌష్టికాహారంతో అనారోగ్యం దూరం

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని డోకిపర్రు గ్రామపంచాయతీ అంగన్వాడీ స్కూల్‌లో శనివారం వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి సభ్యులు కందుల సిద్దయ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సంపూర్ణ పోషకాలు అందించే ఆహారాన్ని వైసిపి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. పౌష్టికాహారము తీసుకోవడం వలన అనారోగ్య సమస్యలు దరి చేరవని అన్నారు. చిన్న పిల్లలకు అందిస్తున్నటువంటి ఆహారాన్ని పరీక్షించి నాణ్యతను పరిశీలించారు. సంతప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండెపోగు సామ్రాజ్యం, పంచా యతీ కార్యదర్శి బి. రమేష్, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

అంజుమన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్నిక చెల్లదు

ఎన్నికల అధికారి సరిచేయాలి

అంజుమన్ హిమాయతుల్ ఇస్లాం సంఘ సభ్యులు మహమ్మద్ రఫీ

ప్రజాశక్తి-మంగళగిరి

ఇటీవల జరిగిన అంజుమన్ ట్రస్ట్ బోర్డు అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక బై లాస్ ప్రకారం జరగలేదని అంజుమన్ హిమాయతుల్ ఇస్లాం సంఘ సభ్యులు మాజీ కౌన్సిలర్ మహమ్మద్ రఫీ అన్నారు.ఈ సందర్భంగా ఆయన శనివారం మీడియా తో మాట్లాడుతూ, అంజుమన్ బైలాస్ ప్రకారం రెండు సార్లు అంజుమన్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరిస్తే భవిష్యత్తులో అంజుమన్ అధ్యక్ష కార్యదర్శులలో ఏ పదవిలోనూ కొనసాగకూడదని కో-ఆప్షన్ సభ్యులుగా మాత్రమే ఎన్నికయ్యే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నిబంధనకు విరుద్ధంగా అంజుమన్ అధ్యక్షుని ఎన్నిక జరిగిందని కార్యదర్శి, కో ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకారం కూడా నిబంధనల ప్రకారం జరగలేదని అన్నారు. వీటన్నింటిని ఎన్నికల అధికారి దృష్టి పెట్టి సరి చేయకుంటే సోమవారం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని తెలిపారు.

ప్రైవేటు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు : రాష్ట్రంలో నూతనంగా ఆవిర్భవించిన 'సమైక్య ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్' ఆధ్వర్యంలో సెప్టెంబరులో నిర్వహించనున్న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రైవేట్ కళాశా లలు, పాఠశాలల నుండి జిల్లా, రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపకులు, ఉపాధ్యాయుల నుండి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ గౌరవ చైర్మన్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, అధ్యక్షులు డాక్టర్ పి.నాగయ్య పేర్కొన్నారు. ఉత్తమ లెక్చరర్, టీచర్స్ ఎంపిక ప్రక్రియకు సంబంధించి విధివిధానాలను ఎమ్మెల్సీ లక్ష్మణరావు అధ్యక్షతన ఒక జ్యూరీ కమిటీ ఏర్పాటయిందని సభ్యులుగా గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘాలైన అపుస్మ నుండి కాటూరి వెంకటేశ్వరరావు, అప్స నుండి మేకల రవీంద్రబాబు, ఆంధ్ర క్రైస్తవ విద్య కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ పి.ఆర్.ఎస్ అమత వర్షిణి ఉంటారన్నారు. ఆగస్టు 20వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా 99499 29674కు, వర్కింగ్ ప్రెసి డెంట్ ఎం. సురేష్ 8466840040, కోఆర్డినేటర్ పి శ్రీనివాసరెడ్డి 9490604729 నంబర్లకు వాట్సాప్ ద్వారా పంపించాలని కోరారు. ఎంపికైన వారికి సెప్టెంబర్ 3న, స్థానిక బ్రాడీపేట 2/7లోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే గురుపూజోత్సవంలో పురస్కారాలు అందిస్తామని కెఎస్ లక్ష్మణరావు, నాగయ్యలు తెలిపారు.


శిక్షణకు హాజరైన విద్యార్థులు, అతిథులు

విజ్ఞాన్స్‌లో 'ట్రైన్ ది ట్రైనర్' వర్క్‌షాప్

ప్రజాశక్తి-గుంటూరు :వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ (డబ్ల్యూఈడీసీ) ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న 'ట్రైన్ ది ట్రైనర్' వర్క్‌షాప్‌ను శనివారం ప్రారంభించారు. హైదరాబాద్‌లోని గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో క్యాన్సర్‌పై అవగాహన, యంగ్ ఇండియా అమరావతి సహకారంతో జెండర్ సెన్సిటైజేషన్‌పై 150 మంది విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చారు. రెండ్రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ముగించుకున్న ఈ విద్యార్థులందరూ పల్నాడులోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు జెండర్ సెన్సిటైజేషన్, క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ సర్జికల్ ఆంకాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ హరీష్ ఎన్.ఎల్ మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రాణాలను కాపాడుతుందని రుజువు ఉన్నప్పటికీ, అవగాహన లోపం కారణంగా ప్రజలు చురుకుగా పాల్గొనడం లేదన్నారు. గర్భాశయ క్యాన్సర్‌తో ప్రతి సంవత్సరం వేల మంది భారతీయ స్త్రీలు చనిపోతున్నారని వెల్లడించారు. అనంతరం విద్యార్థులకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్‌ను ఎలా గుర్తించి, ఎదుర్కోవాలో అవగాహన కల్పించారు.కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన నేషనల్ చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ కన్సల్టెంట్ పూజా కందుల విద్యార్థులకు జెండర్, పాట్రియార్కి, పిల్లలపై లైంగిక వేధింపుల నివారణ, అండర్ స్టాండింగ్ అండ్ హ్యాండ్లింగ్ డిస్మోసెర్స్, టీన్, అడోలసెంట్ ప్రెగ్నన్సీస్ గురించి వివరించారు. కార్యక్రమంలో అమరావతి చాప్టర్ యంగ్ ఇండియా చైర్ వందన వెలగపూడి, కో-చైర్ డాక్టర్ భవన్‌చంద్, హారిక మన్నెం, బాలకృష్ణ చిట్టినేని తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో పెరుగుతున్న విబేధాలు

జిల్లా వైసిపి నేతల్లో విబేధాలు పెరుగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నాయకుల మధ్య అంతరాలు మరింత ముదురుతున్నాయి. పొన్నూరు నియోజకవర్గంలో నెలకొన్న విబేధాలపై ప్రాంతీయ సమన్వయకర్తలు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో ఎమ్మెల్యే కిలారి రోశయ్యపై పొన్నూరు నియోజకవర్గం ద్వితీయ శ్రేణి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రోశయ్యపై పలువురు నాయకులు సమన్వయకర్తల ఎదుట తీవ్ర ఆరోపణలు చేశారు. తన సొంత మనుషులకు, పార్టీతో సంబంధం లేని వారికి పదవులను కట్టబెడుతున్నారని దుయ్య బట్టారు. ఒక దశలో ఈ ఎమ్మెల్యే మాకొద్దు అంటూ వారి ముందు ఖరాఖండిగా చెప్పారు. అలాగే రోశయ్య అనుకూల వర్గీయులు మాత్రం పార్టీలో కార్యకర్తలకు, నాయకులకు అధికారుల వద్ద గుర్తింపు లేదన్నారు. మరో వైపు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణను వైసిపిలోకి తీసుకువచ్చేందుకు మాజీ మంత్రి మేకతోటి సుచరిత తో పలువురు జిల్లా నాయకులు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. వైసిపి నుంచి రావి వెంకట రమణ తనకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే రోశయ్య గత ఏడాది పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేయడంతో ఆయన్ను అప్పట్లో పార్టీ నుంచి అధిష్టానం సస్పెండ్ చేసింది.అయితే పత్తిపాడు నియోజకవర్గంలో రావికి పట్టుందని ఆయన్ను పార్టీలోకి తిరిగి తీసుకువచ్చి తగిన ప్రాధాన్యత ఇస్తే వచ్చే ఎన్నికలలో తనకు ప్రయోజనకరంగా ఉంటుందని మేకతోటి సుచరిత పార్టీ అగ్రనాయకుల దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిసింది. పార్టీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వర ప్రసాద్‌కూడా రావి వెంకట రమణను తిరిగి పార్టీలోకి తీసుకోవాలని అధిష్టానంకు సూచించినట్టు తెలిసింది. రావి వెంకటరమణను పార్టీలోకి తీసుకువచ్చే ప్రయత్నాలపై ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే కిలారి రోశయ్య అభ్యంతరం వ్యక్తం చేసినట్టు తెలిసింది. రావి వెంకట రమణ ప్రభావం పత్తిపాడు, పొన్నూరు నియోజకవర్గాలపై ఉంటుందని చెబుతున్నారు. రావి వెంకట రమణ సస్పెన్షన్ వెనుక కారణాలను లోతుగా విచారించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఈ పరిణామం ఉమ్మారెడ్డి, రోశయ్యలకు మింగుడుపడటంలేదు. అలాగే మంగళగిరి నియోజకవర్గంలో గ్రూపు

వీక్షణం

విబేధాలు కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే అనుకూల ప్రతికూలవర్గాలు ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నాయి. సురక్ష సభలో ఎమ్మెల్యే ఆళ్ల, మంగళగిరి నగర అధ్యక్షులు వేమారెడ్డి వర్గాల మధ్య విబేధాలు బహిర్గతం అయ్యాయి. మరో వైపు తాడికొండ నియోజక వర్గం సమన్వయకర్త కత్తెర సురేష్‌కు అసమ్మతి ప్రారంభం అయింది. ఈనేపధ్యంలో వచ్చే ఎన్నికల్లో అధిష్టానం టిక్కెట్ ఇస్తే తాడికొండ నుంచి పోటీ చేస్తానని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వర ప్రసాద్ ప్రకటించారు. ఇప్పటికే ఈ నియోజకవర్గంలో డొక్కా అనుచరులు ప్రస్తుతం కత్తెర సురేష్‌తో అంటీముట్టన్నట్టు వ్యవహరిస్తున్నారు. గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్‌గా నిమ్మకాయల రాజ్‌నారాయ ణను నియమించుకోవడంలో మంత్రి అంబటి కీలక భూమిక పోషించారు. మొత్తం గుంటూరుపై మంత్రి అంబటి పట్టుసాధిస్తున్నారు. ఎమ్మెల్సీ అప్పిరెడ్డిని వ్యతిరేకించే వారంతా మంత్రి అంబటి పంచన చేరుతున్నారు. గుంటూరునగరంలో మేయర్‌కు ఎమ్మెల్యే ముస్తాఫాకు మధ్య అంతరాలు కొనసాగుతున్నాయి.

(ఎ.వి.డి.శర్మ)

ఫార్మసీ సవాళ్లపై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు : లాం, చలపతి ఫార్మసీ కాలేజిలో ఆధునిక యుగంలో ఫార్మసీ సవాళ్లను అధిగమించటం- అవకాశాలను అందిపుచ్చుకోవటం అనే అంశంపై నిర్వహించనున్న జాతీయ స్థాయి వ్యాసరచన పోటీలకు సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. మహారాష్ట్ర, శింగనాపూర్‌లోని సంజీవని కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్, ఫార్మసీ టీచర్స్ ట్రస్ట్, చలపతి ఫార్మసీ కాలేజి సంయుక్తంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చలపతి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామారావు నాదెండ్ల అన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఆన్‌లైన్‌లో గూగుల్ ఫామ్ ద్వారా ఆగస్టు 5 నుండి సెప్టెంబర్ 5వ తేదీలోగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని, దీనికి రూ.150లు రుసుం చెల్లించాల్సి ఉంటుంద న్నారు. విద్యార్థుల విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకతను వెలికి తీయటమే వ్యాసం ప్రధాన లక్ష్యం అన్నారు. వ్యాసాలను event sclpt@gmail.com మెయిల్‌కు పంపించా లని, ఇతర వివరాల కోసం www.chalap-athipharmacy.in వెబ్‌సైట్‌ను సందర్శించా లన్నారు.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

కరువుకు కేరాఫ్ అడ్రస్సు...

మాచర్ల నియోజకవర్గంలో సాగు, తాగు నీరు కావాలి
పేదలకు విద్యా, వైద్యం అందాలి
లోకేష్ దృష్టికి సమస్యలు తీసుకెళతా...
మాచర్లలో టిడిపి నేత జూలకంటి బ్రహ్మారెడ్డి



ప్రజాశక్తి - మాచర్ల :మాచర్ల నియోజకవర్గంలో విద్య, వైద్యం, తాగు, సాగునీటి సమస్యలు ప్రధానమైనవి అని వాటిని యువగలం పాదయాత్రలో వచ్చే లోకేష్ బాబు దష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామీ కోరతామని మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మాచర్ల టిడిపి కార్యాల యంలో ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గం గిరిజన తండాల అధికంగా ఉన్నాయని పేదల సంఖ్య ఎక్కువ అని, వారికి ఉన్నత విద్య అందనంత దూరంలో ఉన్నదని పేద పిల్లలు దూరం వెళ్లి చదువుకోలేక విద్యకు దూరం అవుతున్నారని తెలిపారు. వైద్యం సంగతి అందరికీ తెలిసిందేనని ప్రధాన ఆసుపత్రికి ప్రాణాలు అరచేత పట్టుకొని వైద్యం కోసం వచ్చే వారిలో అధిక శాతం మందిని మెరుగైన చికిత్స కోసం అంటూ గుంటూరు పొమ్మంటున్నారని ఆ పరిస్థితి మారితేనే ఇక్కడ ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. మాచర్ల ప్రభుత్వాసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని, పల్నా డులో కృష్ణాజలాలు సద్వినియోగం చేసుకుం టేనే రైతులకు సాగు, తాగునీటి సమస్యలు తీరతాయని లోకేష్ దృష్టికి తీసుకెళతామని, పరిష్కారానికి కృషి చేయాలని కోరతామన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలో కరువు కాటకాలు ఉంటాయని వీరికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించాలని అప్పుడే కోర్నా కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. కష్ణా నది ఒడ్డునే ఉన్న మాచర్ల నియోజకవర్గం కరువుకు కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. సమస్య పరిష్కారానికి కష్ణా జలాలను అందించడమే మార్గమని నియోజకవర్గంలో గతంలో సూచించిన లిఫ్ట్ ఇరిగేషన్లతోపాటు కొత్తవి కూడా ఆయన దష్టికి తీసుకెళ్లనున్నట్లు బ్రహ్మారెడ్డి తెలిపారు. నది వడ్డున ఉన్న గ్రామాల్లో కూడా తాగునీటికి కటకట లాడు తున్నారని, వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి తాగు నీటి సమస్య పరిష్కరించాలని హామీ కోర తామన్నారు. కష్ణా నదిపై గతంలో నిర్మించిన జెర్రీవాగు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మూతపడి ఉన్నదని తిరిగి పునరుద్ధరించాలని, నిరు పయోగంగా ఉన్న దుర్గి మిర్చి యార్డ్‌ను పూర్తిస్థాయి వినియోగంలోకి తేవాలని అందుకు సహకరించాలని లోకేషన్ కోరుతామన్నారు. ఈ ప్రాంత విద్యార్థుల కోసం పీజీ కాలేజీ, పాల్‌టెక్నిక్ కళాశాల ఏర్పాటు విషయం కూడా ఆయనతో చర్చిస్తామన్నారు. మాచర్ల నియోజక వర్గంలో ఈ నెల 7వ తేదీన ఆయన పాద యాత్ర జరగనున్నదని, మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి ఈ నియోజకవర్గాన్ని లోకేష్ బాబు దత్తత తీసుకుంటే బాగుంటుందని, ఆ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.




వినుకొండ నియోజకవర్గంలో

లోకేష్ పాదయాత్ర తీరు...

ఈపూరు మండలం వనికుంట క్యాంపు నుండి 175వ రోజు యువగళం పాదయాత్ర గ్రామస్తుల భారీ గజమాల స్వాగతంతో ప్రారంభమయ్యింది. వేలాదిగా టిడిపి శ్రేణులు, గ్రామస్తులతో లోకేష్ పాదయాద్ర పల్నాడు జిల్లాలో 3వ రోజు శనివారం కోలాహలంగా సాగింది. లోకేష్‌తో టిడిపి నేతలు జీవీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. వృద్దులు, యువత, చిన్నారులను పలకరిస్తూ సమస్యలను పరిశీలిస్తు సాగిన లోకేష్ పాదయాద్రకు పలు గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చారు. వికలాంగుని వద్ద నుండి వినతి పత్రాన్ని లోకేష్ తీసుకుని సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

(ప్రజాశక్తి - ఈపూరు, వినుకొండ)





వికలాంగుడి నుండి వినతి పత్రం అందుకుంటున్న లోకేష్






